తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి :03, సంచిక :10 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం జులై 05, 2025, పేజీలు -12, వెల -5/-
Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

● లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే


2లో





### కేంద్రంలో అధికారంలోకి వస్తాం..
# దేశాన్ని రక్షిస్తాం

- అబద్ధాల ప్రచారంలో మోదీ సిద్ధహస్తుడు
- విదేశీలు చుట్టే మోడీకి..మణిపూర్ వెళ్లే తీరిక లేదు
- తెలంగాణకు 11 ఏళ్లలో చేసింది శూన్యం
- కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే విమర్శలు

**హైదరాబాద్,జూలై4(తెలుగు వెలుగు):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పురుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు.శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని

మిగతావి 2లో



## కెసిఆర్‌కు కొనసాగుతున్న చికిత్స

- ఆస్పత్రికి వచ్చిన కూతురు కవిత

**హైదరాబాద్,జూలై4(తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఆయన కూతురు కవిత పరామర్శించారు. స్వల్ప అనారోగ్యంతో హైదరాబాద్‌లోని సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు కవిత శుక్రవారం వచ్చారు. కవిత ఆస్పత్రికి వెళ్లి కేసీఆర్‌ను పరామర్శించారు.

మిగతావి 2లో

### మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత
# పౌర పురస్కారం

- ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగోతో సత్కారం



**న్యూఢిల్లీ,జూలై4(తెలుగు వెలుగు):** భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు- అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల మధ్య నిర్మా ణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు. ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల

మిగతావి 2లో

### తెలంగాణ ప్రయోజానాలపై
# రాజీపడం

- గతంలోనే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్,జూలై4(తెలుగు వెలుగు):** నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పదవులు బీఆర్ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం. కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నాం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి

మిగతావి 2లో

### తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కరెంటు కోల్పోతున్న
# లబ్ధిదారులు

- గృహజ్యోతి పథకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందా..?



**తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం గృహజ్యోతి పేరుతో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద, ప్రతి అర్హత ఉన్న కుటుంబానికి గృహావసరాల కోసం 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగానికి ఉచిత విద్యుత్ లభిస్తుంది. ఇంటి యజమానులే కాకుండా, అద్దె ఇండ్లలో నివసించే వారికి కూడా అర్హత కల్పించారు. తీర్చిన మీటర్ వారి ఇంటి యజమాని పేరు మీద ఉన్నప్పటికీ అద్దెదారులు సమర్పించిన పత్రాల ద్వారా ప్రయోజనం కల్పించారు. 2025 జులై నాటికి రాష్ట్రంలో సుమారు 50 లక్షల విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ పొందుతున్నారు. అల్పాదాయ వర్గాల అల్పదాయ వర్గాల ప్రజలకు కొంత ఊరట నిచ్చే ఈ పథకం నేడు కొంతమంది అర్హత లేని వారికి లాభం చేకూరుస్తుంది. అద్దె ఇంట్లో ఉంటూ ఉచిత విద్యుత్ ప్రయోజనాలు పొందినటువంటి లబ్ధిదారులు ఇల్లు మారి వేరే అడ్రస్‌లోకి వెళ్లిన తరువాత ఆ ఉచిత విద్యుత్ పథకం ఇంటి ఓనర్లకి అందుతూ వస్తుంది. ఈ కారణంగా పథకం ప్రయోజనం

మిగతావి 2లో



### ఆపరేషన్ సిందూర్...
# ముగ్గురితో యుద్ధం

- ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు
- పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం
- భారత్ బలగాల సమిష్టి విజయం ఇది
- డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్

**న్యూఢిల్లీ, జూలై4(తెలుగు వెలుగు):** ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని

మిగతావి 2లో

## పట్టాలు తప్పిన గూడ్సు


2లో

### రామకృష్ణ ఎలక్ట్రానిక్
## బ్యాంక్ స్కామ్

- అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి



## జూరాలకు భారీగా వరదనీరు

- 14 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల



**గద్వాల,జూలై4(తెలుగు వెలుగు):** ఎగువ ప్రాంతం లోని మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణానది పరీవాహక ప్రధాన జలాశ యాలు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకళను సంతరించు కున్నాయి. శుక్రవారం ఎగువ ప్రాం తం నుండి జూరాలకు 1,15,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరు తుండగా... ప్రాజెక్టు 14 గేట్లు దిగు వకు 95,566 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జూరాల కుడి, ఎడమ కాలువలు, బీమా లిఫ్ట్ 1, విద్యుత్ ఉత్పత్తికి

మిగతావి 2లో

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

**- లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే**



**హైదరాబాద్,జూలై4(తెలుగు వెలుగు):** నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

## కెసిఆర్‌కు కొనసాగుతున్న చికిత్స

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స అందిస్తున్న వైద్యులతో ఆమె మాట్లాడారు. గురువారం సాయంత్రం కేసీఆర్ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహాతో ఆస్పత్రిలో చేరారు. అనంతరం వైద్య బృందం ఆయనకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించింది. వీటిలో బ్లడ్ షుగర్ స్థాయిలు ఎక్కువగా ఉండటం, సోడియం స్థాయిలు తగ్గినట్టు గుర్తించారు. దీనిని నియంత్రించేందుకు అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంపై గురువారం రాత్రి వైద్యులు హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. 'కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉంది. నిశితంగా పర్యవేక్షణ కొనసాగుతోందని హెల్త్ బులిటెన్‌లో వివరించారు.

## తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని హరీశ్‌రావు నిలదీశారు. నాడైనా, నేడైనా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్‌ఎస్ సహించదు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడుతం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం. కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం అని హరీశ్‌రావు హెచ్చ రించారు.జై తెలంగాణ.. జై కేసీఆర్.. అని హరీశ్‌రావు నినదించారు.

## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడో టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని ప్రధాని తెలిపారు. తాను ఈ పురస్కారాన్ని 140 కోట్ల మంది భారతీయుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురాతన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవేసుకుపోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు.

## పట్టాలు తప్పిన గూడ్స్

**మహబూబ్‌నగర్,జూలై4(తెలుగు - వెలుగు):** మహబూబ్ నగర్‌లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నగరంలోని బోయపల్లి గేట్ వద్ద 6వ నంబర్ బోగి పట్టాలు తప్పినట్లు- లోకో పైలట్ గుర్తించి రైలును నిలిపివేశారు. సుమారు 20 మీటర్ల మేర స్లీపర్ (సిమెంటు- పట్టాలు)పై రైలు వెళ్లింది. గూడ్స్ రైలు రామగుండం నుంచి తమిళనాడుకు వెళ్తుండగా ఈ ఘటన చోటు- చేసుకుంది. దీంతో మహబూబ్‌నగర్-కర్నూలు మార్గంలో 3 గంటలుగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. చెంగల్‌పట్టు-, హంద్రీ, మైసూర్, సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. పట్టాలు తప్పిన గూడ్స్ రైలు వద్ద మరమ్మతులు చేపట్టేందుకు కాచిగూడ నుంచి యాక్షన్ రిలీఫ్ -ట్రైన్‌ను అధికారులు రప్పించారు.



# కేంద్రంలో అధికారంలోకి వస్తాం..దేశాన్ని రక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణకు చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించార న్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. పలహ్గాం ఘటన తరవాత ఆపరేషన్ సింధూర్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా?అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీలాగా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. ఃరాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్దాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు.

# ఖమ్మం-వరంగల్ రహదారిపై ఘోర ప్రమాదం

**● రెండు లారీలు ఢీకొని మంటల్లో ముగ్గురు దహనం**

**మహబూబాబాద్,జూలై4(తెలుగు వెలుగు):**ఖమ్మం - వరంగల్ హైవేపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మరిపెడ శివారు కుడియాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీ క్యాబిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. రెండు లారీల డ్రైవర్లు, క్లీనర్ మృతి చెందారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో మంటలు ఆర్పివేశారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటన వివరాల్లోకి వెళితే రెప్పపాటులో మూడు నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ మృత్యువాత పడ్డారు. ఈ హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజి సమీపంలోని జాతీయ రహదారి 563పై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం, జోద్‌పూర్, కేజర్ల ప్రాంతానికి చెందిన రాజురాం చౌదరికి ఇద్దరు కుమారులు. లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అందులో భాగంగానే చేపల దాణా కోసం విజయవాడ వెళ్లిన తండ్రి, చిన్న కుమారుడు సర్వణ్ రాం (23) రెండు లారీలతో విజయవాడ నుంచి రాజస్థాన్‌కు లారీలతో బయల్దేరారు. కుమారుడు లారీ ముందు వస్తుండగా పది నిమిషాల వ్యవధిలో తండ్రి లారీ వెనుక నుంచి వస్తోంది. అదే క్రమంలో వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి పరిధిలోని రాంనాథ్ తండాకు చెందిన గుగులోత్ గణేష్ (30) కరీంనగర్ నుంచి గ్రానైట్ లోడుతో కాకినాడకు వెళు న్నాడు.మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజీ సమీపంలో సర్వణ్ రాం నడుపుతున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కరీంనగర్ నుంచి కాకినాడకు గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాళ్లు క్యాబిన్లపైకి దూసుకు రావటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి డ్రైవర్లు గుగులోత్ గణేష్, సర్వణ్, రాం క్లీనర్ బర్గత్ ఖాన్ (23) సజీవ దహనమయ్యారు. స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది ఘటనా -ధస్థలానికి చేరుకుని మంటలను




అదుపులోకి తెచ్చారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో కొడుకు లారీ వెనకాలే వస్తున్న తండ్రి రాజురాం చౌదరి తన కుమారుడి వాహనం ప్రమాదానికి గురైనట్లు- గుర్తించాడు. మృతుడు గణేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. క్లీనర్ బర్గత్ ఖాన్‌కు కూడా ఇటీవలే వివాహమైనట్లు- తెలుస్తోంది. జాతీయ రహదారిపై లారీలు దహనమవుతుండటంతో రెండు వైపులా భారీగా వాహనాలు నిలిపోయాయి. రాకపోకలకు అంతరాయం కలుగకుండా అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఆపరేషన్ సిందూర్... ముగ్గురితో యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు.గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియా అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి.. 100 మందికి పైగా ఉగ్రవాదులును హతమార్చిన సంగతి తెలిసిందే.

## జూరాలకు భారీగా వరదనీరు

(మొదటి పేజీ తరువాయి)

కోయిల్ సాగర్ సమాంతర కాలువలకు అన్నింటికీ కలిపి 1,27,659 క్యూసెక్కులకు వదులుతున్నట్లు- జూరాల వరద నియంత్రణ కార్యాలయ అధికారులు తెలిపారు. శుక్రవారం ఆల్మట్టి జలాశయం పూర్తిస్థాయి మట్టం 129.72 టిఎంసిలకు గాను 90.91 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుంచి 94,767 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు 1,00,670 క్యూసెక్కు లను వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 37.646 టిఎంసిలకు గాను 30.98 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుండి 99,583 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 99,583 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. జూరాల జలాశయం 9.667 టిఎంసిలకు గాను 7.991 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణ పూర్ జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టంతో కళకళలాడుతుండడంతో అక్కడి ప్రాజెక్టుల నుండి వస్తున్న వరద నీటితో జూరాల వద్ద జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకొని జూరాల ప్రాజెక్టులపై ఆధారపడి నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తుండడంతో ఆయకట్టు- రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కరెంటు కోల్పోతున్న లబ్ధిదారులు

(మొదటి పేజీ తరువాయి)

కోల్పోయిన వారి సంఖ్య లక్షల లో ఉన్నది అని తెలుస్తోంది. ఈ పథకం అమలుపట్ల అధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి పథకం లబ్ధిదారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారి అద్దె ఇంటి చిరునామా మారినప్పటికీ పథకం ప్రయోజనాలు పొందే విధంగా చర్యలు తీసుకోకపోతే ఉచిత విద్యుత్ పథకం లక్ష్యం నెరవేరదు ప్రతి మూడు నెలలకు ఆరు నెలలకు అధికారులు వారి యొక్క పర్యవేక్షణ చేసి ఇంటి అద్దెలో ఎవరు ఉంటున్నారు యజమాని ఎవరు తెలుసుకొని వారి సంబంధించిన ఆధార్ కార్డులను రేషన్ కార్డులను తీసుకొని నిజమైన లబ్ధిదారులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోధార్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అనిరుద్ వ్యాఖ్యలపై పిసిసి సీరియస్



**హైదరాబాద్,జూలై4(తెలుగు వెలుగు):**జడ్చర్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిపై పీసీసీ సీరియస్ అయింది. అనిరుద్ రెడ్డి వ్యాఖ్యలపై నివేదిక ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీకి టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జరిగే క్రమశిక్షణ కమిటి సమావేశంలో అనిరుద్ రెడ్డికి షోకాజ్ నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. ఇటీ-వల జడ్చర్లలో కీలక కామెంట్స్ చేసిన అనిరుద్ రెడ్డి. తెలంగాణలో టీడీపీ కోవర్టులున్నారని వ్యాఖ్యాలు చేశారు. ఇరిగేషన్, రోడ్ల కాంట్రాక్టులు అవ్వడం మానేస్తే.. అంతా సెట్ అవుతుందన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నాడు.

## రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్

**● అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి**



**హైదరాబాద్,జూలై4(తెలుగు వెలుగు):** ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్‌లో అరవింద్‌ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019లో జరిగిన బ్యాంక్ స్కామ్‌లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ.. ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతోంది. ఇప్పటికే అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం మరోసారి విచారణకు రావాలని నిర్మాతను ఈడీ అధికారులు ఆదేశించారు. 2024లో హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లోని వివిధ ప్రదేశాలలో సోదాలు చేసిన ఈడీ.. రూ.1.45 కోట్లను సీజ్ చేసింది. నిందితులు రూ.101.48 కోట్ల రుణ నిధులను మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇందులో అకౌంట్ హోల్డర్స్‌గా ఉన్న వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేస్తున్నారు. ప్రధానంగా బ్యాంక్ యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ.100 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాలపై ఈడీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

## “వృశాంక్” జన్మదినోత్సవం సందర్భంగా అన్నప్రసాదం పంపిణీ





**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**సత్తి ప్రదీప్ రెడ్డి సువర్ణ దంపతుల కుమారుడు చిరంజీవి “సత్తి వృశాంక్ రెడ్డి”మొదటి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం అన్నప్రసాదం పంపిణీ చేశారు. తూ.గో.జిల్లా తెలుగు వెలుగు బ్యూరో సత్తి వెంకటరెడ్డి అరుణ దంపతుల మనుమడు వృశాంక్ రెడ్డి. వృశాంక్ రెడ్డి మొదటి జన్మదినోత్సవం సందర్భంగా అనపర్తి బాపనమ్మ తల్లి ఉపాలయంలో పెదనాన్న, పెద్దమ్మ సత్తి సంతోష్ రెడ్డి వాణి ప్రసన్న దంపతులు,సత్తి రోష్ని అశ్వితా రెడ్డి, సత్తి వివిక్తా రెడ్డి,తేతల వీర్రాఘవ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సుమారు రెండు వేలమంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.



**తెలుగు వెలుగు ప్రతినిధి (ఎయిర్ గట్ల మండలం.) ఎయిర్ గట్ల మండలం నిజామాబాద్ జిల్లా.బట్టపూర్ లో గ్రామానికి చెందిన కూతురు ఆశన్న కు చెందిన గర్భంతో ఉన్న సుమారు 80వేలు విలువ చేసే గేదె విధ్యుత్ షాక్ తో మృతి చెందింది. ఆశన్న ఇచ్చిన సమాచారం మేరకు వెటర్నరీ ఎల్ ఎస్ ఏ నరేందర్, బట్టా పూర్ ట్రాన్స్ కో లైన్ మెన్ సర్వేశ్వర్ బాదితుడితో కలిసి పంచానామా నిర్వహించారు.ఇంకో పది రోజులైతే గేదె ప్రసవిస్తుండేనని ఇంతట్లోనే గేదె విధ్యుత్ షాక్ తగిలి మృతి చెందడం తమ దూరదృష్టమని గేదె యజమాని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నిరయ్యారు.**


## పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును పరామర్శించిన ఈటల రాజేందర్, వడ్డేపల్లి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో కుడి కాలికి శస్త్రచికిత్స చేయించుకునీ ఇటీవల డిశ్చార్జ్ అయి విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య, క్షేమ సమాచారం గురించి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయంలో శాకాంబరీ దేవి ఉత్సవాలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** ఆషాడ మాసం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శాకాంబరీదేవి ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజాలో పాల్గొన్నారు. భాగంగా దేవాలయంలోని అమ్మవారిని పండ్లు మరియు కూరగాయలతో అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టి గౌడ్, గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు బయలుదేరిన జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ .04:** ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హన్మంత్ రావ్ పటేల్ , శ్రీనివాస్ రెడ్డి , రామలింగారెడ్డి ,మాక్సూద్ అహ్మద్,పట్టణ అధ్యక్షుడు కండేం.నర్సింలు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులు పాల్గొని సభకు బయలుదేరడం జరిగింది..

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్‌కు

# వాస్తు దోష మా..!


● ఏడాది కాలంలో నలుగురు సిఐల బదిలీ. ● చర్చనీయాంశమైన నలుగురు సీఐల బదిలీలు! ● నూతన భవనంలో 8 ఏళ్లు... 8 మంది సీఐలు మారారు...! ● కూకట్పల్లి పోలీస్ స్టేషన్ ● కూకట్పల్లి పీఎస్‌కు వాస్తు దోషం.. ● చర్చనీయాంశమైన సీఐల బదిలీలు..!




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్ పల్లి:** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కువాస్తు దోషం ఉన్నట్టుందని పోలీస్ స్టేషన్ లో ఎక్కడ చూసిన చర్చ జరుగుతుంది... ఏడాది కాలంలో నలుగురు సీఐలు బదిలీ అయ్యారని దీనితో కూకట్పల్లి పోలీస్ స్టేషన్ అంటేనే జకుతున్నారు. పోలీసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు అధికారులు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన .తరువాత ఏడాదిన్నరలో వరుసగా నెలల వ్యవధిలోనే నలుగురు సిఐలు బదిలీ అయ్యారు. పూర్తిస్థాయిలో ఏ ఒక్క సీఐ కాలపరిమితిని ఉద్యోగం చేయలేదని ఏదో ఒక ఆరోపణల్లో చిక్కుకుంటున్నారని పోలీసులే ఇక్కడ గుసగుసలాడుకుంటున్నారు. 2017లో కూకట్పల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభోత్సవం జరిగిన నాటి నుంచి వరుసగా కొత్త భవనంలో సిఐ సీటుకు గండం ఉన్నట్టు పుకార్లు ప్రారంభం అయ్యాయి... ఈ క్రమంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2024 జనవరిలో కృష్ణమోహన్ బాధ్యతలు తీసుకున్నారు. 2024 జూన్ లో కృష్ణ మోహన్ బదిలీ కాగా ఆయ స్థానంలో కొత్తపల్లి ముత్తు బాధ్యతలు తీసుకున్నారు.2025 ఫిబ్రవరిలో ముత్తు బదిలీ కాగా ఆయన స్థానంలో రాజేష్ బాధ్యతలు చేపట్టారు. 5 నెలలు పూర్తి కాకముందే రాజేష్ ను బదిలీ చేస్తూ సైబరాబాద్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో కే. వెంకట సుబ్బారావు బాధ్యతలు చేపట్టనున్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలో ఏకంగా నలుగురు సిఐలు బదిలి అవడంతో పోలీస్ స్టేషన్ భవనానికి వాస్తు దోషం సమస్య ఉండటంతోనే వరుసగా బదిలీలు అవుతున్నట్లు పోలీస్ శాఖలో కింది స్థాయి సిబ్బంది లో చర్చ జరుగుతోంది. అంతే కాకుండా 2017 నూతన భవనం ప్రారంభించిన నాటి నుంచి 8 ఏండ్లలో కాలంలో 8 మంది సీఐలు బదిలీ అయ్యారు. ఇందులో ఇద్దరు అధికారులు మాత్రమే తమ రెండు సంవత్సరాల కాల పరిమితిలో విధులు నిర్వర్తించారు. మిగతా ఆరు మంది సిఐలు కాలపరిమితి కాకముందే బదిలీ కావడం తో వాస్తు దోషంగా పరిగణిస్తున్నారు.

## అన్ని దానాల కన్న విద్యాధానం గొప్పది

● మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 4 తెలుగు వెలుగు** :వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న గిజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యాలాల్ నర్సిములు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విద్యార్థులు ఆయనకు పువ్వులు చల్లుతూ స్వాగతం పలికి గురువు గొప్పతనాన్ని తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ యాలాల్ నర్సిములు చేసిన సేవలను కొనియాడారు. ఎంతో మందికి విద్య బుద్దులు నేర్పి వారిని జీవితంలో స్థిర పడేలా చేశారన్నారు. ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే అన్ని రంగాలల్లో విద్యార్థులు స్థిరపడేలా బోధనలు చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం, మాజీ ఎంపీటీసీ సాయన్న, స్థానిక నాయకులు పాండు, నర్సింములు, సాయన్న, వెంకటయ్య గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివంగత వంగవీటి మోహన్రంగా పేద ప్రజానీకానికి చేసిన సేవలు చిరస్మరణీయం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పేద ప్రజల కోసం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి రంగా చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మోహనరంగా 78వ జయంతిని పురస్కరించుకుని కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఆయన అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి కాపు సామాజిక నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కేపిహెచ్బి కాలనీలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## సల్బత్తాపూర్ గేట్ దగ్గర, మంచినీటి సౌకర్యం, బస్ సెల్టర్ నిర్మించాలని సల్బత్తాపూర్ గ్రామస్తుల విజ్ఞప్తి




**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 04 బంట్వారం:**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సల్బత్తాపూర్ గేట్ దగ్గర బస్ సెల్టర్, మంచినీటి సౌకర్యం లేక, ఆ రూట్ లో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుతున్నారు, ముందే వర్ష కాలం సంగారెడ్డి, వికారాబాద్, తాండూర్ నుండి వెళ్లే ప్రయాణికులు గేట్ దగ్గర దిగి సల్బత్తాపూర్ నుండి మద్వాపూర్, బంట్వారం,కల్కొడా, మర్పల్లి,వెళ్లే ప్రయాణికులకు వర్షం పడితే కనీసం కూర్చొడానికి కనీస సౌకర్యం,బస్ సెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించి వెంటనే బంట్వారం, సల్బత్తాపూర్, మద్వాపూర్ గ్రామ ప్రజల చిరకాల కాంక్ష నెరవేర్చే విధంగా కృషి చెయ్యాలని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా ఎండ కాలంలో గేట్ వద్ద తాగడానికి మంచి నీటి సౌకర్యం కూడా లేదు, గేట్ దగ్గర బోర్ వేయించాలని సల్బత్తాపూర్ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఇట్టి విషయంపైన స్పీకర్ దృష్టికి తీసుకెళ్లాలని వివిధ గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మోసానికి కేరాఫ్ చంద్రబాబు: మాటకు కట్టుబడే నేత జగన్








**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** మోసపూరిత వాగ్దానాలతో చంద్రబాబు ప్రజలను నమ్మించి మోసం చేశారని, మాటకు కట్టుబడి ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసిన ప్రజా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్ సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి శ్రీనివాస్, రాజమండ్రి పార్లమెంట్ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ సారథి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) ఆధ్వర్యంలో జరిగిన బాబు ర్ఘూరిటి-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు మోసాలపై నేతలు ధ్వజమెత్తారు.ప్రజలను మాయపూరిత మాటలతో తెలివిగా మోసం చేయడంలో చంద్రబాబు దిట్టని వైసిపి నేతలు విమర్శించారు.ఇచ్చిన మాట తప్పని మడమ తిప్పని ప్రజా నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైసిపి నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ...

● ఎంపీ ఈటలతో కలిసి పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని కెపిహెచ్బి రోడ్ నెంబర్-1 లో చత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద నూతన విగ్రహాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆవిష్కరించారు.స్వామి వివేకానంద 123'వ వర్ధంతి సందర్భంగా చత్రపతి ధర్మరక్షణ సేన అధ్యక్షులు వేణుగోపాల్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కాంతారావు ముఖ్య అతిధులుగా పాల్గొని, ఈటల రాజేందర్ తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు శాశ్వత ప్రేరణ సందేశాలు సమాజాన్ని మార్చగల సామర్థ్యం కలిగినవి అని కొనియాడారు. యువత స్వామిజీ బాటలో నడిచి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చత్రపతి ధర్మరక్షణ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం,
05 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఘనంగా78వ వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు...

**• కూకట్పల్లి, కెపిహెచ్బి కాలనీలలో పలుచోట్ల ర్యాలీలు విగ్రహాలకు నివాళులర్పించిన వంగవీటి అభిమానులు నాయకులు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** దివంగత నేత వంగవీటి మోహన్రంగా 78వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి కాపు సంఘం నాయకులు, పారిశ్రామికవేత్త భగవాన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాకులు పివిఆర్కే భగవాన్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగ జయంతి వేడుకలు సందర్భంగా కెపిహెచ్బి కాలనీ నుండి వందలాది మందితో భారీ కార్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కూకట్ పల్లి కే పి హెచ్ బి కాలనీ బస్ స్టాప్ లో గల మోహన్ రంగ విగ్రహానికి కాపు సోదరులు, అభిమానులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎల్లమ్మబండ, గాజులరామారం, ప్రగతి నగర్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న సమారాధన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన మోహనరంగా పేదల కోసం పోరాడుతూనే ప్రాణాలు వదిలారని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల కోసం పాటుపడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాపు సోదరులు, వంగవీటి మోహన్ రంగ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహనరంగా పేద ప్రజలకు చేసిన సేవ ఎప్పటికీ మరువలేనిది: జనసేన అధినేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వంగవీటి మోహనరంగా పేద ప్రజలకు చేసిన సేవ ఎప్పటికీ మరువలేనిద నీ నిరంతరం ప్రజా క్షేమం కోసం పనిచేశారని కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ కూకట్పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన దివంగత నేత వంగవీటి మోహన రంగ 78వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని రంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, కమిటీ సభ్యులు రంగా అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ సభ్యులు ,జనసేన పార్టీ నాయకులు , వివిధ పార్టీ నాయకులు, వంగవీటి మోహన రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య అమరత్వం స్ఫూర్తితో పేదల రాజ్యంకై పోరాడుదాం

**మహబూబాబాద్ జిల్లా జూలై 4:** చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు పాటుపడదామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ లోని మాస్ లైన్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలుచల్లి జోహార్లు అర్పించారు. మాట్లాడుతూ దొడ్డియ్య కలగన్న పేదల రాజ్య సాధన కోసం దేశంలోని పీడిత ప్రజలంతా ఐక్యం కావాలని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 3000 మంది తెలంగాణ మట్టి మనసులు నాటి భూస్వామ్య, బూర్జువ పెత్తందారి విధానాలపై సమానశీల పోరాటాలలో పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచడం జరిగిందని అన్నారు. ప్రజలు ఆత్మగౌరవంతో శ్రమ సంస్కృతిని గౌరవిస్తూ శ్రామిక రాజ్య స్థాపన లక్ష్యంగా సాగిన గొప్ప పోరాటం అది అని అన్నారు. నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలి గత ప్రభుత్వాల బాటలోనే నడుస్తూ ప్రజలను మభ్యపరిచే విధంగా పరిపాలిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల బూచితో లక్షల కోట్లు ఖర్చు చేస్తూ శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి వైపు ప్రణాళికలు గాని ఆ వైపు చర్యలు గాని లేవని అన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా అబద్ధాలతో కాలం వెళ్లగుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనపై ప్రజలు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలను తీవ్రతరం చేయాలని సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూనెం ప్రభాకర్, సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం లు అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గుల మోష, మల్లేష్, సంతోష్, పుల్ సింగ్ రాందాస్,కిరణ్, సిరి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ బి స్టేడియం తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణుల బస్సులను జండా ఊపి ప్రారంభించిన జి.వి.ఆర్...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఎల్ బి స్టేడియం లో జరిగే గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశానికి కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి (121) డివిజన్ నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ , శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ల ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బస్సులకు కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు జెండా ఊపి ప్రారంభించారు. డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ తోపాటు డివిజన్ మహిళా అధ్యక్షులు కృష్ణవేణి, నాగార్జున, వాసు, మేఘనాథ్, బొట్టు రాజు, బచ్చలి రవి, కొండల్, మహేష్, నరేందర్, తదితరులు సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు తరలి వెళ్లారు.ద

# ప్రాణాలను ఎదురోడ్డి బ్రిటిష్ పాలనను ఎదిరించిన ధీశాలి అల్లూరి సీతారామరాజు: బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీలోని అల్లూరి విగ్రహానికి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రలో చిరస్మరణీయ స్థానం దక్కించుకున్న మహనీయుడు సీతారామరాజు అని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గిరిజన ప్రాంతాల్లో ఎదిరించిన గొప్ప వీరుడ నీతన 27 ఏళ్ల చిన్న వయసులోనే ధైర్యంతో, దేశభక్తితో బ్రిటిష్ అధికారులపై గెరిల్లా యుద్ధాలు చేసి, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చిరస్థాయిగా నిలిచారని ఎర్రబెల్లి సతీష్ రావు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బరాజు, పి.ఎస్ రాజు, వి.ఎల్ నర్సింహారావు, సాయి గౌడ్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కరిస్తాం: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ బస్తీల్లో డ్రైనేజీ సమస్యలు తేలెత్తకుండా కొత్త పైపులైన్ల నిర్మాణం చేపడుతామని జలమండలి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. అనంతరం కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, %ఎవీఔూడాదీ% వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, లింగారెడ్డి, సురభి కాలనీ అధ్యక్షులు శేఖర్, కొందండ రామ్, కుమార్, కొండల్ రెడ్డి, నయీమ్, అశ్రఫ్, నరసింహ, కొండల్ రావు, మహిళలు లక్ష్మి, కుమారి స్థానిక కాలనీవసూలు తదితరులు పాల్గొన్నారు.





జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అసెంబ్లీ న్యాల్కల్ మండలం లోని ముంగి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆదిలక్ష్మి ఆశ్రమములో జరుగుతున్నా వారహిదేవి నవరాత్రి మహోత్సవులో పాల్గొన్న ఉమ్మడి మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఈ సందర్భంగా ఆశ్రమ పిఠాదిపతి శ్రీశ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ఆశీస్సులు తీసుకోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ,సీనియర్ నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే . సంగప్ప , రాజశేఖరరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాజురాథోడ్, భాస్కర్ యాదవ్, శ్రీనివాస్ గుప్తా, మల్లేష్, సంతోష్, సుభాష్ రెడ్డి, మల్లేష్, మరియు బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంకుల్లో మంచి నీళ్లు లేకపోయినా...




టాయిలెట్ వాడుకోవడానికి అవకాశం లేకపోయినా, శుభ్రం లేకపోయినా...ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మందులు లేకపోయినా... పెట్రోలు, డీజిల్ కల్తీ జరిగినా...పెట్రోల్, డీజిల్ కొలతలు తేడా వచ్చిన...పెట్రోల్ బంకుల్లో పనిచేసే సిబ్బంది దురుసుగా ప్రవర్తి ంచిన... పెట్రోలు బంక్ యజమానిపై, సిబ్బందిపై ఫిర్యాదు చేయడానికి, పెట్రోలు సరఫరా చేసే సంస్థకు ఫిర్యాదు చేయ వచ్చు...ఈ క్రింది నెంబర్లను సంప్రదించవచ్చు. ఇండి యన్ ఆయిల్-1800233355 భారత్ పెట్రోలియం-18002 24 344హెచ్పిసిఎల్-18002333555 రిలయన్స్ -18008919023


# దొడ్డి కొమురయ్య కురుమ 79వ జయంతి

**- ఘనంగా నిర్వహించిన ఆత్మకూరు(ఎం)కురుమ సంఘం**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 04:** తెలంగాణ తొలి తరం అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 79 వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు(ఎం)లోని కురుమ సంఘం భవనంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు కురుమ,సంఘం మండల అధ్యక్షులు కోరె బిక్షపతి ,మాజీ అధ్యక్షులు కోరే బీరప్ప ,కార్యదర్శి మజ్జిగ శ్రీశైలం, మజ్జిగ నరసయ్య కురుమ,మల్గా బీరయ్య, కోరె యాదగిరి , కడకంచి రమేష్, మజ్జిగ నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి కుమార్తె పుట్టినరోజు వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**యాదాద్రి భువనగిరి జిల్లా, జూలై 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దుంపల కిషన్ రెడ్డి కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు ఆత్మకూరు మండలం మాజీ సర్పంచులపోరం అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యాస ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, టిఆర్ఎస్వి సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, లోడ్ ప్రదీప్, బూడిద మహేష్, పాల్గొన్నారు.



# బీసీల ఐక్యత వర్ధిల్లాలి...

**• బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ..**
**• మండల అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల పూర్తి సందర్భంగా విజయోత్సవ సభ • హాజరైన జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్, తదితర బీసీ సేన శ్రేణులు**



రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే లక్ష్యంగా బీసీ సేన పనిచేస్తుందని, రాజకీయ పార్టీలకు తగ్గేదేలే అనే విధంగా గ్రామ గ్రామన బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేస్తూ బీసీల ఐక్యతను చాటుతున్నామని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండల పరిధిలోని 35 గ్రామ పంచాయతీల్లో బీసీ సేన కమిటీలను పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మల్లికార్జున కన్వెన్షన్ హాల్లో బీసీ సేన విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. బీసీ సేన తాలూకా అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి సంయుక్త అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ... బీసీలు అంతా ఐక్యతగా ఉండి రాజకీయంగా అందరూ ఎదగాలనే ఈ బిసి సేన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 4% ఉన్న అగ్రవర్ణాల వారు 50 శాతం ఉన్న బీసీలను పాలిస్తున్నారని, మనమంతా ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయి వరకు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి కాంగ్రెస్ లు బీసీలను నమ్మించి మోసం చేస్తున్నాయన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక శాతం బీసీలు గెలుపొందాలని, అప్పుడే అనుకున్న స్థాయిలో మనం రాణించగలుగుతామని ఆయన బిసి శ్రేణులకు వివరించారు. బీసీ అభివృద్ధి కోసం ఆర్ కృష్ణయ్య 45 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ బీసీ సేన అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

**ఎదగాలి... నిలవాలి: జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్ యాదవ్**
రాజకీయంగా, ఆర్థికంగా బీసీ లు ఎదగాలి నిలవాలని, గడప లోపల మన కులం.. గడప దాటితే బిసి కులమని బీసీ శ్రేణులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్ యాదవ్ వివరించారు. జిల్లాలోనే షాద్నగర్ నియోజకవర్గంలో బీసీ సేన దూసుకుపోతుందని, ప్రతి గ్రామంలో బీసీ సేన అభివృద్ధి కోసం మహిళలు గడప దాటి రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. మహిళలను గౌరవించడం ఇంటి నుంచి మొదలుకోవాలని, అప్పుడే ఎవరు మరింత ఉన్నతంగా రాణిస్తారని ఆయన కొనియాడారు.

**జలజక్క ఆదర్శనీయం : బీసీ సేన శ్రేణులు**
బీసీ సేన ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలుగా పనిచేస్తున్న జలజక్క మనందరికీ ఆదర్శనీయమని పలువురు బీసీ శ్రేణులు కొనియాడారు. ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని 35 గ్రామపంచాయతీలో గ్రామ మహిళా బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ఇతర మండలాలకు ఆదర్శంగా నిలిచారని వారు అభినందనలు తెలిపారు. జలజక్కాను ఆదర్శంగా





తీసుకొని బీసీ సేన ను జాతీయస్థాయిలో మరింత ఉన్నతికి తీసుకెళ్లడానికి మనమందరము కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అనంతరం జలజక్క దంపతులను బీసీ శ్రేణులంతా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ కత్తి చంద్రశేఖర అప్ప, జిల్లా మీడియా అధ్యక్షులు ఏం గిరిబాబు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు పాలది శ్రీనివాస్, షాద్నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి, టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్, సీనియర్ నాయకులు గడ్డమీది రమేష్, చౌదరిగుడ మండల అధ్యక్షురాలు జయ, కొందుర్గు మండల అధ్యక్షురాలు అనిత, నందిగామ మండల అధ్యక్షురాలు జ్యోతి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్, మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, కోశాధికారి చందులాల్, అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, టౌన్ కార్యదర్శి రవి, కొందుర్గు మండల అధ్యక్షుడు రమేష్, నందిగామ మండల అధ్యక్షులు నరసింహులు, సీనియర్ నాయకురాలు అందే పుష్పమ్మ, వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు, బిసి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

**• మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా జూలై 4:** శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి , కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ,దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని,ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి



వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ,తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ, మంత్రి హౌసింగ్ శాఖ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి, హెూమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రి కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని,అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని



అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్అధికారిఎం. నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఉద్యానవన అధికారి మరియన్న, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్, ఐడిఓసి లోని అన్ని విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**• అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని మామిడాల బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాట తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విసునూరు దేశముఖ్ కు వ్యతిరేకంగా కడివెండిలో జరుగుతున్న రైతాంగం ప్రదర్శనలో దొడ్డి కొమురయ్య ముందు వరుసలో ఉన్నాడని, విసునూరు దోరలు జరిపిన కాల్పులు తగిలి నేల కోరిగాడని, ఈ పోరాటంలో తొలి అమరవీరుడు అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను రక్షణకై కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతంచేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం 50 కోట్లపైగా ఉన్నారని, వీరికి ఉన్నటువంటి హక్కులను మోడీ ప్రభుత్వం రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ. కనీస వేతనాల పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై సార్వత్రిక సమ్మె జరుగుతుందని అన్నారు. వ్యాపార లాభ పెక్షతో పని గంటలను పెంచుతున్నారని, 8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులకు కనీస వేతనం 26.000/- ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైతులు , కూలీలు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లెపు అడవయ్య, బేజాడి కుమార్, గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, జిల్లా నాయకులు బర్మా బాబు, పిన్నపు రాఘవరెడ్డి, ఇక్కిరి సహదేవ్, గుదే అక్షయ, చిరబోయిన కొమురయ్య, మాలోతు మోతిలాల్, వంగాల నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, గడ్డం మంకయ్య, తదితరులు పాల్గొన్నారు.




## పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

**- మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా**



**కడప జూలై 04:-** కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం నివాస కార్యాలయం నందు కడప నగర నూతన కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సభలో నగర అనుబంధ విభాగాల అధ్యక్షుల తో మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా చర్చించారు.శనివారంఈ సందర్భంగా అంజద్ భాషా మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాల నుండి పుట్టిన పార్టీ, ఉద్యమం నుండి నాయకులు పుడతారన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్,దాసరి శివప్రసాద్,జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్,రామ్మోహన్ రెడ్డి,ఐస్ క్రీమ్ రవి,తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

**- జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్**



**రాయచోటి జులై 04:-** మొహరం వేడుకలను శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ శుక్రవారం ఓ ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు.గ్రామ పెద్దలు,చిన్న,పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు.జిల్లాలో మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## విద్యుత్ సమస్యను తీర్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జూలై 04:-** చిన్నమండెం మండలం బలిజపల్లె గ్రామస్తులు కొన్ని సంవత్సరాలుగా లో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి,నూతన 25 కే.వి ట్రాన్స్ఫా ర్మర్ పెట్టించి సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం గేట్ మీట్

**ఉరవకొండ జులై 04:-** ఆర్టీసీ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం డిపోలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు.డిపో సెక్రటరీ మాబు మరియు ప్రెసిడెంట్ మురళీ నాయక్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ చేయండం జరిగింది దీనికి ముఖ్య అతిది గా రీజనల్ సెక్రటరీ పి.ఎస్ ఖాన్ పాల్గొనడం జరిగింది.



# విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ కాకుండా ఆపాలి

**● సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎవి.రమణ**



**రాయచోటి జులై 04:-**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని ప్రైవేటికరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని జూలై 9 జరిగే అఖిల భారత సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వి రమణ పిలుపునిచ్చారు.గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సమ్మె గోడ పత్రాలను విద్యుత్ కార్మికులతో కలసి విడుదల చేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని,పని భారం తగ్గించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,జూనియర్ లైన్ మెన్ గ్రేడ్ 2 లను విద్యుత్ సంస్థ లో విలీనం చేయాలని,కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,"విద్యుత్ సంస్థలను రక్షించుకుందాం...విద్యుత్ రంగం లో ప్రవేటీకరణ, కాంట్రాక్టీకరణ ను వ్యతి రకించండని కోరుతూ,ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేటీకరణ ఆపాలని కోరుతూ జూలై 9 న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మె ను జిల్లా లోని విద్యుత్ ఉద్యోగులు,కాంట్రాక్టు కార్మికులు ఈ సమ్మె లో పెద్ద ఎత్తున పాల్గొని సమ్మె జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యకార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిస్కమ్ అధ్యక్షులు కే. సుబ్రహ్మణ్యం రాజు,డివిజన్ నాయకులు గజేంద్ర నాయుడు,మహబూబ్ భాష,కార్మికులు తిమ్మారెడ్డి,రమణ,రాజు పాల్గొన్నారు.

# స్కూటి డిక్కిలో నుండి నగదును కాజేసిన గుర్తు తెలియని దుండగులు

**వేంపల్లె జూలై 04:-**వేంపల్లె పట్టణ పరిధిలోని స్థానిక పులివెందుల రోడ్డులో నిలిపి ఉన్న స్కూటి డిక్కిలో నుండి గుర్తు తెలియని దుండగులు డబ్బులను అపహరణ చేసినట్లు బాధితుడు అయినటువంటి బి.బాస్కర్ రావు తెలిపారు.వేంపల్లెలోని కుప్పాలపల్లె రహదారిలో ఉన్న ఉర్దూ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న బి.బాస్కర్ రావు అనే వ్యక్తి శుక్రవారం ఎస్.బి.ఐ బ్యాంకుకు వెళ్లి రూ 10 వేలు డబ్బులను డ్రా చేసి స్కూటిలోని డిక్కిలో పెట్టడం జరిగింది.అనంతరం బ్యాంకు నుండి పులివెందుల రోడ్డులోని ముత్తుట్ ఫైనాన్స్ కార్యాలయం వద్ద స్కూటి పెట్టి సూపర్ మార్కెట్ లోకి వెళ్లడం జరిగిందని బాధితుడు భాస్కరరావు తెలిపారు. సూపర్ మార్కెట్ లో నుండి బయటికి వచ్చి స్కూటిలోని డిక్కిలో పెట్టిన డబ్బులను చూసుకోగా డబ్బులు చోరికి గురి అయినట్లు తెలిసిందని బాధితుడు తెలిపారు.డబ్బులు చోరికి గురి కావడంతో బాధితుడు లబోదిబోమంటున్నారు.

# వేముల మండలానికి నూతన తహసిల్దార్‌గా తొండూరు రెడ్డి లక్ష్మి బాధ్యతలు

**● మండలంలోని రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్న తహసిల్దార్**



**వేముల జులై 04:-** వేముల మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మండలంలో ఏమైనా రెవిన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని మండల తహసిల్దార్ తొండూరు రెడ్డిలక్ష్మి తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం మండలానికి నూతన తహసిల్దారుగా తొండూరు రెడ్డి లక్ష్మి బాధ్యతలను చేపట్టారు.అయితే ఈమె గతంలో పులివెందుల రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నందు డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహించాగా..పదోన్నతి పొంది వేముల మండల తహసిల్దార్ గా నియమితులయ్యారు. కానీ ఇక్కడ గతంలో పనిచేసినటువంటి ఇందిరా రాణి రిటైర్మెంట్ అవడం జరిగింది.

# విద్యుత్ స్తంభం వల్ల ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు?

**● ఉన్నత అధికారుల లేక స్థానిక అధికారులా..?**

**కమలాపురం జులై 04:-**కమలాపురం నగర పంచాయతీ పరిధిలోనిరామచంద్రాపురం సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతంలో విద్యుత్ స్తంభం ఒరిగిపోయి ప్రమాద దశలో డ్రైనేజ్ వాలు గోడ సహాయంతో ఉంది.ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.అదే దారి వెంట అనేక సార్లు విద్యుత్ అధికారులు తిరుగుతూనే ఉంటారు.కానీ ఈ విషయాన్ని మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరును చూస్తే ఎన్నో సందేహాలు ఆశ్చర్యాలు కలిగే సంఘటనలు స్థానిక ప్రజలకు గుర్తుకొస్తున్నాయని అంటున్నారు. 11 కె.వి ఎల్.టి లైన్ దగ్గరగా ఉన్నాయి.ఒకవేళ ఈ స్తంభం పడిపోతే రెండు లైన్లు ఒకదానికి ఒకటి తగులుకొని భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రమాదం సంభవించకుండా విద్యుత్ ఉన్నతాధికారులు స్థానిక అధికారులు చొరవ తీసుకొని స్థానిక ప్రజలకు ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు తగు చర్యలు తీసుకుని స్తంభాన్ని నిలకడగా ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.



# స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పి4 మోడల్ ద్వారా రాష్ట్రాన్ని మొదటి స్థానం నిలబెట్టే ప్రణాళిక

**● కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి**



**కడప జులై 04:-**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పీ4 మోడల్ ద్వారా రాష్ట్రాన్ని భారత దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టేలా ప్రణాళికకు రూపకల్పన జరుగుతోందని కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి తెలిపారు.శుక్రవారం ఈ సందర్భంగా కడప నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.స్వర్ణాంధ్ర 2047లో భాగంగా రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక తయారు చేశారని,అందులో భాగంగా జిల్లా స్థాయిలో ఏర్పాటయ్యే కమిటీ చైర్మన్‌గా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను నియమించి వారికి స్పెషల్ ఆఫీసర్, సిబ్బందితోపాటు ఇద్దరు సమాజ సేవలకును సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందన్నారు.స్వర్ణాంధ్ర కడప%-%2047లో భాగంగా స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి? ఆర్థిక ఆదాయం,పరిశ్రమల వివరాలు,వ్యవసాయపరంగా ఉన్న ఆదాయం,సేవా రంగంలో నియోజకవర్గ శాతం తదితర అంశాలతో వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు.అయితే జిల్లాలోని మిగతా నియోజకవర్గాలతోపోలిస్తే కడప నియోజకవర్గంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు. పర్ క్యాపిటా ఇన్‌కమ్ కడప నియోజకవర్గంలో లక్షా 87 వేలు ఉండగా, పులివెందుల కూడా 3 లక్షలు,కమలాపురం. 2.50 లక్షలు,జమ్మలమడుగు 3 లక్షలతోపాటు మిగతా ప్రాంతాల్లో ఇక్కడి కంటే మెరుగ్గా ఉందన్నారు.ఇందుకు ప్రధాన కారణాలు మన ప్రాంతం చిన్న విస్తీర్ణంలో తక్కువగా ఉండడం,పరిశ్రమలు లేకపోవడం,గత పాలకుల తీరుతో అభివృద్ధి శూన్యం తదితర కారణాలు అనేకం ఉన్నాయన్నారు. రాబోయే కాలంలో మేధావులు,ఇతర అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వారితో సమావేశాలు నిర్వహించి కడపను ఎలా ముందుకు తీసుకు వెళ్లాలన్న విషయం చర్చిస్తామన్నారు. అలాగే సచివాలయ స్థాయి నుంచి ప్రజల వివరాలను సేకరిస్తూ అనేక అంశాలను రాబట్టి స్వర్ణాంధ్ర కడప దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు.ప్రజలను కూడా చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కడపను అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించేందుకు,స్వర్ణ కడప సాధనకు కృషి జరుగుతుందని ఆమె వివరించారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి



**● నేడు విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన**

**యాడికి జూలై 04:-**యాడికి మండలంవిద్యుత్ సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్త నిరసన పిలుపుమేరకు యాడికి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేయనున్నట్లు యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ ఆయన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేకాకుండా గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను దారుణంగా మోసగించడమే అన్నారు.గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. ఆదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకివస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు. గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడం గాని చేయడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలనిబీ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. ప్రజలపై విద్యుత్ పెనుభారాలను వ్యతిరేకిస్తూ జులై 5వ తేదీన శనివారం రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిపిఐ పిలుపు మేరకు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి, సిపిఐ నాయకులు వెంకటస్వామి, పల్లా రమేష్,రాజేష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# దళితులై ఉండి దళితులపై చులకనగా మాట్లాడడం మాజీమంత్రి సాకే శైలజనాథ్‌కు తగదు



**పత్తికొండ జూలై 04:-**దళితులై ఉండి దళితులపై చులకనగా మాట్లాడడం మాజీమంత్రి సాకే శైలజ నాథ్ కు తగదు అని టీడీపీ ఎస్సి సెల్ మాజీ నాయకుడు గోపాలం ఉచరప్ప అన్నారు.శుక్రవారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో దళితుల పైన దాడులు,హత్యలు,దళిత ఆడబిడ్డల పైన అత్యాచారాలు,ఇళ్ల పట్టాల పేరుతో దళితుల భూములు దౌర్జన్యంగా లాగేసుకోడాలు,టీడీపీ కి మద్దతు ఇచ్చారు అనే కారణంతో 200 వందల దళిత కుటుంబాలను ఊరినుండి వెలియటము, దళిత వైద్యులు డాక్టర్.సుధాకర్ గారి మరణానికి జగన్ మోహన్ రెడ్డి కారణం అయిన నాడు,దళిత వైద్యుడు డాక్టర్ అచ్చెన్న గారు మీ జగన్ మోహన్ రెడ్డి గారి స్వంత జిల్లా కడపలో హత్యకు గురయిన నాడు,రాజదాని నిర్మాణం కోసం భూములిచ్చిన 38 శాతం దళిత రైతులకు జగన్ మోహన్ రెడ్డి అన్యాయం చేసిన నాడు మౌనంగా ఉన్న మీరు నేడు దళితుల పైన ప్రేమ ఒలకబోస్తూ చంద్రబాబు ని విమర్శిస్తున్న మిమ్మల్ని చూస్తూంటే అసలు మీరు దళితులేనా అనే అనుమానం కలుగుతుంది అన్నారు.ఒక దళిత వృద్ధుడు జగన్ మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న కారుకిందపడి తీవ్రంగా గాయపడితే గాయడిన దళిత వృద్ధుడిని ఆసుపత్రిలో చేరిపించాలి,తన కారు కిందపడి గాయపడి దళిత వృద్ధుడికి వైద్యసహాయం అందించి సహాయం చేయాలి అనే ఆలోచన లేకుండా తన కారు కింద పడిన దళిత వృద్ధుడినీ మానవత్వం లేకుండా కుక్కను లాగేసినట్లుగా లాగేసి రోడ్డుపక్కన పడవేసి వేళ్లి దళిత వృద్ధుడు మరణించటానికి జగన్ మోహన్ రెడ్డి కారణం అవ్వటం పైన చంద్రబాబు విచారం వ్యక్తచేస్తే చంద్రబాబు దళితులను కించపరచినట్లుగా చంద్రబాబు వాక్యాలను వక్రీకంచటం మీకు సిగ్గుగా అనిపించటం లేదా అని ప్రశ్నించారు.చంద్రబాబు స్వంత నియోజక వర్గం కుప్పంలో అప్పుతీర్చలేదు అనే కారణంతో ఒక దళిత మహిళను చెట్టుకు కట్టేసి హింసిస్తే "నా నియోజక వర్గంలో ఒక దళిత మహిళకు ఇలాంటి అన్యాయం జరగటం వల్ల నేను ఆవేదనకు గురవుతున్నాను అంటూ ఆవేదన వ్యక్తంచేస్తు బాధిత దళిత ఆడబిడ్డకు 5 లక్షలరూపాల అర్థిక సహాయం అందించటం,దళిత ఆడబిడ్డను చెట్టుకుకట్టేసి హింసించిన దుర్మార్గులను పైనచట్టపరమైన చర్యలు తీసుని దళితులను హిసించినా,అవమానించిన ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు అంటూ హెచ్చరికలు చేస్తూ దళిత జాతికి చంద్రబాబు అండగా నిలిచారని తెలిపారు. అదే సమయంలో తన దగ్గర డ్రైవర్ పనిచేసే దలితుడిని హత్యచేసి శవాన్ని కారు ఢీక్కిలో వేసుకుని డోర్ డెలివరీ చేసిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ అనంత బాబు ను తమ నేత జగన్ మోహన్ రెడ్డి పక్కనకూర్చోబెట్టుకుని ఎన్నికల ప్రచారంలో ఊరేగిన జగన్ మోహన్ రెడ్డి దళితులను హత్య చేసి తనవద్దకు వస్తే వారిని నేను గుర్తించి గౌరవిస్తాను అనే సంకేతం ఇచ్చిన దళిత ద్రోహి మీ నేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు.వైస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటనలు ప్రత్యక్షంగా మీ కళ్ళతో చూసిన మీరు నేడు నేను కూడా దళితుడినే అనే విషయాన్ని మరచిపోయి దళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి పక్షాణచెరి దళిత బాంధవుడైన చంద్రబాబు పై తప్పుడు వాక్యాలను వాక్రీకంచటం సిగ్గుచేటు అన్నారు.మీరు దళితుడైన సాకే శైలజానాథ్ గా దళితుల పక్షాణ ఉంటారో,లేక దళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి పక్కన నిలిచి వైఎస్. శైలజానాథ్ రెడ్డి గా మారిపోతారో మీరు నిర్ణయించు కొండి అన్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 05 జులై 2025



## పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

**- మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాష**



**కడప జూలై 04:-**కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం నివాస కార్యాలయం నందు కడప నగర నూతన కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సభలో నగర అనుబంధ విభాగాల అధ్యక్షుల తో మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా చర్చించారు.శనివారంఈ సందర్భంగా అంజద్ భాషా మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాల నుండి పుట్టిన పార్టీ, ఉద్యమం నుండి నాయకులు పుడతారన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్,దాసరి శివప్రసాద్,జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్,రామ్మోహన్ రెడ్డి,ఐస్ క్రీమ్ రవి,తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

**- జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్**



**రాయచోటి జులై 04:-**మొహరం వేడుకలను శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ శుక్రవారం ఓ ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు.గ్రామ పెద్దలు,చిన్న,పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు.జిల్లాలో మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## విద్యుత్ సమస్యను తీర్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జూలై 04:-** చిన్నమండెం మండలం బలిజపల్లె గ్రామస్తులు కొన్ని సంవత్సరాలుగా లో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి,నూతన 25 కే.వి ట్రాన్ఫ్మా ర్మర్ పెట్టించి సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం గేట్ మీట్

**ఉరవకొండ జులై 04:-** ఆర్టీసీ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం డిపోలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు.డిపో సెక్రటరీ మాబు మరియు ప్రెసిడెంట్ మురళీ నాయక్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ చేయండం జరిగింది దీనికి ముఖ్య అతిది గా రీజనల్ సెక్రటరీ పి.ఎస్ ఖాన్ పాల్గొనడం జరిగింది.



# పేద ప్రజల నాయకుడు వంగవీటి మోహన్ రంగా

- జనసేనపార్టీ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్
- వేంపల్లిలో వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి వేడుకలు



**వేంపల్లి జూలై 04 :-**ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ ఎంతోమందికి సహాయ సహకారాలు అందించి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా మారి ప్రజా నాయకుడిగా ఎదిగి ఎంతోమంది హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నటువంటి వ్యక్తి వంగవీటి మోహన్ రంగా అని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం వేంపల్లి పట్టణ పరిధిలోని స్థానిక అమ్మ అనాధ శరణాలయం లో వంగవీటి మోహన్ రంగ 78వ జయంతి వేడుకలను డాక్టర్ దాసరి రవిశంకర్ ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వృద్ధులకు పండ్లు మరియు బ్రెడ్ల ను పంపిణీ చేశారు.తదనానంతరం రవిశంకర్ మాట్లాడుతూ... పేదలకు భూమీ పంపిణీ చేయాలని సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన వీరుడనీ,అణగారిన జనాలకు సంక్షేమ పథకాల కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి రంగా అని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కాపుల రాజకీయ ఎదుగుదలకు,సమైక్యతకు ఉద్యమాలు చేసిన ఘనత వంగవీటి మోహన రంగాకె దక్కుతుందన్నారు.ఉద్యమంలో బాగంగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తూ 1988 డిసెంబర్ 26 న చనిపోయారని తెలిపారు.భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ఆయన చేసిన మంచి పనులు ఆయనని ఎప్పటికీ మన నుండి దూరం చేయలేమన్నారు.

# సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం



**బొమ్మనహల్ జూలై 04 :-** మండల పరిధిలోని,గోవిందవాడ ఎంపీపీ పాఠశాల, విద్యార్థులతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కలిసి,డెంగ్యూ వ్యతిరేక మహెూత్సవ,ర్యాలీ నిర్వహిం చారు, ఈ సందర్భంగా, ఎం.ఎల్. హెచ్.పి, హరినాథ్ ,మాట్లాడుతూ, దోమలు పుట్టకుండా, కుట్టకుండా,తప్పక తీసుకోవాల్సిన జాగ్రత్తలపై,సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, వంటి విశ జ్వరాలు,రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకోవాలని,వారానికి ఒకసారి నీటి నిల్వలను పారబోసి,పొడి బట్టతో,తుడిచి ఆరబెట్టుకోవాలని, నీటి నిల్వలపై మూతలు తప్పక ఉంచుకోవాలని సూచించారు,ఇంటి ముందు నీటి గుంటలలో వేస్ట్ ఆయిల్ వేసుకోవాలని,డ్రెయినేజీ కాల్వలో నిరంతరము నీరు పారె విధంగా ఎటువంటి అడ్డంకులు లేకుండా చూసుకోవాలని,ఇంటి లోకి దోమలు ప్రవేశించకుండా ఇంటి కిటికీ లకు మెష్ లు తప్పక బిగించుకోవాలని,విద్యార్థులకు గ్రామ ప్రజలకు,తెలియజేశారు,ఈ కార్యక్రమంలో,ఎం.ఎల్.హెచ్.పి, హరినాథ్,హెల్త్ అసిస్టెంట్ జయరాజు,పాఠశాల ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు,

# ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహా పునః ప్రారంభానికి తక్షణ చర్యలు తీసుకోవాలి



**దేవనకొండ జూలై 04:-** మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తక్షణమే పునః ప్రారంభించాలని,బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్,అధ్యక్షుడు బి.మధు లు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం దేవనకొండకు వచ్చిన కర్నూలు ఎంపీ శ్రీ బస్తిపాటి పంచలింగాల నాగరాజు కు ఏఐఎస్ఎఫ్ మండల ప్రతినిధి బృందం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా నిత్యం కరువు,కాటకాలకు నిలయంగా మారిందని అన్నారు.కరువు తో పాటు నిరక్షరాస్యత అధికంగా ఉందని అన్నారు.ఈ ప్రాంతంలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని,వెళ్లే సమయంలో వారి పిల్లల చదువులకై ప్రభుత్వ పాఠశాలల్లో వదిలి వెళ్లడం జరుగుతుందని,మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వ్యయప్రాయసాలతో వందలాది మంది విద్యార్థులు విద్యాను అభ్యసిస్తున్నారని,చదువుకునేందుకు పాఠశాలలు ఉన్నా,ఉండేందుకు వసతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో గత 40 సంవత్సరాలుగా డిఎన్ టి వసతి గృహం ఉండేదని,వసతి గృహం లేకపోవడంతో విద్యార్థులు టీసి లు తీసుకొని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని,దీంతో అడ్మిషన్లు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా మండల కేంద్రంలో బాలికల వసతి గృహం లేకపోవడంతో కర్నూలు,ఆదోని తదితర ప్రాంతాలకు విద్యాను అభ్యసిస్తున్నారని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన, వాటిని గాలికొదిలేశారని ఆరోపించారు. మండల కేంద్రంలో మూసివేసిన బీసీ బాలుర వసతి గృహాన్ని పునః ప్రారంభించి,బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని,మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ను ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు సురేంద్ర,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జన్మదిన వేడుకలు

- ఇట్ ఇస్ సామ్రాజ్యాన్ని పతనానికి నాంది పలికిన యుద్ధ వీరుడు: ఎమ్మెల్యే,చైర్మన్‌లు



**ఓబులవారిపల్లి జూన్ 04:-** స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు దైరిశాలి ప్రపంచ దేశాలకు భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన యుద్ధ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే చైర్మన్ కూడా ముక్కారూపానందరెడ్డి మరియు కూటమి నాయకులు క్షత్రియ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఓబులవారిపల్లి మండలంలో ఉన్న బొమ్మ వరం లో ఉన్న అల్లూరి సీతారామరాజు రైల్వే కోడూరులో ఉన్న ఆలూరు సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పారు ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు కార్యకర్తలు క్షత్రియులు తదితరులు పాల్గొన్నారు

# అపర భగీరథుడు బాబా లక్కీషా బంజారా...



**ఉరవకొండ జులై 4:** లక్కీషా బంజారా 445వ జయంతి సందర్భంగా బంజారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంజారా యోధుడు లక్కీషా బంజారా జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన బంజారా ఫౌండేషన్ ఛైర్మన్ కమల్ సింగ్ రాథోడ్ అయనఅట్లాడుతూ లక్కీషా బంజారా బంజారా రాజు 4 జులై 1580లో ఢిల్లీ సమీపంలోని రాయిసేనా తండాలో గోదు నాయక్ సోమ్లీ బాయి దంపతులకు జన్మించారు ఈయన గొప్ప ధైర్య సాహసం గల బాలయోధుడు,వీర యోధుడు,ధనికుడు, పేద ప్రజల పెన్నిధి ఆసియా ఖండలోనే ఏకైనా అతి పెద్ద వ్యాపారవేత్త ఆయనకు ఢిల్లీ,పాకిస్తాన్,దేశాల్లో వేల ఎకరాలకు అధిపతి, అయన దగ్గర లక్షల సంఖ్యలో ఏనుగులు, గుర్రాలు, ఒంటెలు,ఆవులు,ఎడ్ల బండ్లు ఉండేవారని అందుకే ఆయనకు లాఖా బంజారా,లక్కీషా బంజారా అనే పేర్లుతో పిలుస్తారని తెలిపారు,ఆయనకు ఇతర దేశాలకు యుద్ధ సామాగ్రి,ఆహార ధాన్యలు రవాణా చేసేవారని తెలిపారు మొఘల్ సామ్రాజ్య రాజు ఔరాంగజేబు మత మార్పిడి విధానాన్ని వ్యతికరించిన ఏకైక భారత రాజు లక్కీషా బంజారా అని తెలిపారు,సిక్కుల తోమ్మిదోవ గురు తేజ్ బహుదూర్ మత మార్పిడికి నిరాకరించడతో మొఘల్ రాజు తలను, మండెమును రెండుగా చేసి చాందీని చౌక్ వేలాడదీసి మొఘల్ రాజు ఆజ్ఞ ప్రకారం అయన పార్థివాదేహాన్ని అంతిమ సంస్కారం చేసిన వారికీ కూడా ఇదే శిక్ష వేయబడును అని హుక్కా జారీ చేసిన లక్కీషా బంజారా లెక్కచేయకుండా మొఘల్ సైన్యంతో పోరాడి తేజ్ బహుదూర్ పార్థివదేహాన్ని అంతిమ సంస్కార చేసిన బంజారా యోధుడు లక్కీషా బంజారా అని తెలిపారు

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి ఘన సత్కారం




**బొమ్మనహల్ జూలై 04:-** మండల పరిధిలోని,గోవిందవాడ గ్రామం ఆర్డిటి కాలనీ ఎంపీపీ పాఠశాలలో గత ఎనిమిది సంవత్సరాలుగా పనిచేసిన ఉపాధ్యాయుడు నాగిరెడ్డి,వారు విడపనకల్ మండలం,కొట్టాలపల్లి గ్రామానికి,బదిలీ పై వెళ్లారు,తోటి ప్రధానోపాధ్యాయులు,రాజ్ కుమార్,మాట్లాడుతూ,గత ఎనిమిది సంవత్సరాలు చేసిన వారి సేవలను కొనియాడురు, అదేవిధంగా,ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు,ఆధ్వర్యంలో,మండల ఎంఈఓ,మల్లికార్జున,కాంప్లెక్స్ చైర్మన్,రాజసూర్యుడు,హనుమప్ప,ఏపిటిఎఫ్,సతీష్ ఎపిటిఎఫ్,ఉపాధ్యాయులు,తలారి నరసింహులు, ఉప్పర రామాంజనేయులు,కందేపల్లి వన్నూరుస్వామి,మనోహర్ , సంజయ్,నటరాజు, యుగంధర్, బాలాంజనేయులు,సుశీల్, రామాంజనేయులు రెడ్డి,శ్రీకాంత్,శ్రీనివాసులు,గోపాల్ నాయక్,ఓబులేసు, సంజయ్,గ్రామ పెద్దలు ఎస్.జీ,వన్నూరుస్వామి,హెచ్.ఎల్.సి,కమిటీ చైర్మన్ సుంకన్న,మహాదేవ,మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప,శ్రీనివాసులు,మెడికల్ స్టోర్ నరసింహులు,పాఠశాల చైర్మన్,వన్నూరుస్వామి,పెద్ద ఎత్తున కలసి,ఉపాధ్యాయుడు నాగిరెడ్డిని శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు,కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుడు,దాసు నాయక్ ఘన స్వాగతం పలికారు,

# జీయస్టీ సరళీకరణ కమిటీతో మంత్రి పయ్యావుల భేటీ





**ఉరవకొండ జులై 04:-** దేశవ్యాప్తంగా జిఎస్టి సరళీకరణ చేయడం కోసం ఏర్పాటు చేసిన కమిటీతో ఏపీ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం భేటీ అయ్యారు.కలెక్టరేట్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా వస్తున్న జీఎస్టీ పన్నుల సరళిని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైనది.గోవా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ పి.సావంత్ కన్వీనర్ గా ఉండగా ఉన్నారు.సభ్యులుగా బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, చత్తీస్ గడ్ ఆర్థిక మంత్రి ఓం ప్రకాష్ చౌదరి, గుజరాత్ ఆర్థిక మరియు ఇంధన శాఖ మంత్రి కనుభాయ్ దేశాయ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్,మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవర్,పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా,తమిళనాడు ఆర్థిక మరియు మానవ వనరుల నిర్వహణ మంత్రి తంగం తెన్నరసు తెలంగాణ ఆర్థిక %ద% ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం



## కేశాపురం గ్రామ కస్పాలో సుపరిపాలనలో తొలి అడుగు

**- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి జులై 04:-** చిన్నమండెం మండలం,కేశాపురం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తర్వాత గ్రామంలోని ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను,అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారు.మండల కేశపురం గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న సుగవాసి బాలసుబ్రమణ్యం



**రాయచోటి జులై 04**రాయచోటి లోని వైయస్సార్సీపి జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రాయచోటి విస్తృత స్థాయి సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాల సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టో లో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేసారంటూ చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రభుత్వం అమలు చేయని హామీలను ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.

## దోమల నివారణకు ఆయిల్ బాల్స్ విడుదల

**- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**

**పులివెందుల జూలై 04:-** పులివెందుల అర్బన్ పరిధిలోని యారగుడిపల్లె లో జాతీయ డెంగ్యూ మాసోత్సవం, మరియు ఫ్రైడే-డ్రైడే సందర్భంగా దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహనా కల్పిస్తూ నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాలు ఇవ్వడంతో ఇందుకోసం అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించినట్లు తెలిపారు. ఆయిల్ బాల్స్ ను మురుగునీటి లో, వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో వైద్య సిబ్బందితో వేయించినట్లు తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమల లార్వా (గుడ్డు) ని నివారించేందుకు ఆయిల్ బాల్స్ వేశాము. ఇలా చేయడం వల్ల ఆయిల్ బాల్స్ నుండి ఆయిల్ అనేది విడుదల అయ్యి దాని యొక్క చమురు నీటి పైన ఒక చిన్న పొర లాగా ఏర్పడి దోమల యొక్క లార్వా పుట్టుక దశలోనే తొలగించ బడుతుందని తెలిపారు. ఆయా ప్రదేశాల్లో పదుల సంఖ్యలో ఆయిల్ బాల్స్ ను వదిలినట్లు వారు వివరించారు. దోమల నివారణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు ఇప్పటికే పలు గ్రామాలలో అయిల్ బాల్స్ చేయించినట్లు వివరించారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, చెత్తాచెదారం మురికి కాల్వలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సిద్దయ్య అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, శేషా గిరి నాయక్, నాగమణి, సుజాతా పాల్గొన్నారు.



## సూపరిపాలనలో తొలి అడుగుతోనే మన సేవలు ప్రజలకు తెలియాలి



**దేవనకొండ జులై 04:-**సూపరిపాలన లో తొలి అడుగు తోనే మన సేవలు ప్రజలకు తెలియాలి అని కర్నూలు ఎంపీ. బస్తీ పాటి నాగరాజు,టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి అన్నారు.శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం దేవనకొండలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం పరిశీలకులు పూల నాగరాజు,రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మెన్. కప్పట్రాళ్ల బొజ్జమ్మ ,మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ.. కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేసి డోర్ టూ డోర్ క్యాంపైన్ గురించి కొన్ని సూచనలు చేశారు.దేవనకొండ మూగి తాత దర్గా కమిటీ హాలులో మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అన్ని కుల సంఘాల అధ్యక్షులు నాయకులు క్లస్టర్.యూనిటీ.బూత్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

## భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరము



**తొండూరు జులై 04:-**మండల పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ గురుకులం విద్యా సంస్థ యందు ప్రిన్సిపల్ ఉషారాణి అద్వర్యములో నిర్వహించిన లింగ వివక్షత నిర్మూలన అవగాహన కార్యక్రమమునకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయం నుండి జిల్లా ఉప మాస్ మీడియా అధికారిని శ్రీమతి దేవిరెడ్డి రమణమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 సంవత్సరాల వయస్సు కల్గిన పిల్లలలో జిల్లాలో ఆడపిల్లల శాతం తక్కువగా ఉందని ,ఇది సమాజ జాడ్యమనీ,సమాజంలో అసమానతలకు కారణబూతమని, అసాంఘిక కార్యక్రమాలకు ప్రేరణ అని తెలిపారు.బ్రూన హత్యలు చట్ట రీత్యా నేరమని ఇటువంటి ఆకృత్యాలకు పాల్పడినవారికి గర్భస్త పూర్వ గర్భస్త లింగ నిర్ధారణ ప్రక్రియ వ్యతిరేక చట్టం 1994 ప్రకారం శిక్షార్హులు,మొదటిగా బ్రూన హత్యల కు పాల్పడిన సంస్థలు,వైద్యులు,ప్రోత్సహించిన వారికి మొదటిసారి పది వేల రూపాయల జరిమాన 3సంవత్సరాల జైలు శిక్ష,రెండవసారి తప్పు చేసిన వారికి 5సంవత్సరాల జైలు శిక్ష,50వేల రూపాయల జరిమాన విధించబడును.బ్రూన హత్య వైద్యుడికి జీవితకాలం వైద్య పట్టా రద్దు చేయ బడునని తెలిపారు. కావున విద్యార్థినులు పై చట్టం గురించి తెలుసుకోవడమే కాకుండా ఇతరులకు తెలియ చేయాలని ,ఆడ పిల్లల యొక్క ఆవశ్యకతను గురించి తెలియ చేయాలని కోరారు.ఈ సమావేశం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య,ఉపాధ్యాయునిలు,ఆరోగ్య కార్యకర్తలు సుజాత,మంజుల ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు


**● పలు సేవా కార్యక్రమాల నిర్వహణలో సంగరాజు రవికుమార్ రాజు**



**రైల్వే కోడూరు జూలై 04:** స్వాతంత్ర్య సమరయోధుడు, అఖండ వీరుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని రైల్వే కోడూరు పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సంగారాజు రవికుమార్ రాజు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.ప్రథమంగా పట్టణంలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీతారామరాజు చిత్రపటానికి కర్పూర హారతి ఇచ్చి, స్వాతంత్ర్య సమరంలో ఆయన పోరాటాన్ని గుర్తుచేసారు. ఈ సందర్భంగా సంగారాజు రవికుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర ప్రతి భారతీయ యువతకి స్ఫూర్తిదాయకం ఇలాంటి మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి మార్గంలో నడవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.తరువాత రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రవికుమార్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. చిన్నారులకు ప్రత్యేకంగా ఆపిల్, ద్రాక్ష వంటి ఫలాలను అందించారు. ఆసుపత్రి సిబ్బంది, రోగుల బంధువులు

## బదిలీపై వెళ్తున్న వి.కొత్తపల్లె సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

**వేముల జులై 04:-** వేముల మండల పరిధిలోని స్థానిక వి.కొత్తపల్లి సచివాల యంలోని సిబ్బంది నీ ప్రభుత్వం చేపట్టిన బదిలీలపై ఇతర సచివాలయాలకు వెళ్తున్న నేపథ్యంలో గొందిపల్లె సర్పంచ్ నారాయణమ్మ ,కుమారుడు దేవన రామాంజనేయులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేస్తూ ప్రజల మన్నలను పొందుతూ అదేవిధంగా ఇంకా పై పదవులకు చేరుకోవాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.శాఖల వారీగా సర్పంచ్ దృశ్యాలువాతో,పూలమాలతో సచివాలయ సిబ్బందిని సత్కరిస్తూ స్వీట్లను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా జైలు, మహిళా జైలు తనిఖీ



**కర్నూలు జూలై 04:-** కర్నూలు,జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును శుక్రవారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని,వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధీ లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు.70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు,అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.ఖైధీ లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించ వచ్చును అన్నారు,లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జైలు అధికారులు,లాయర్ శివరాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ యంత్రాంగం ఆదేశాలను తుంగలో తొక్కిన వేదాస్ పాఠశాల



**కమలాపురం జులై 04:-** కడప జిల్లా విద్యాశాఖ అధికార యంత్రాంగం ప్రైవేట్ పాఠశాలల చెందిన బస్సులో పరిమితికి మించి అధికంగా విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లద్దని పలుమార్లు చెప్పిన జిల్లా విద్యాశాఖ యంత్రాంగ ఆదేశాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వివరిస్తున్న ప్రైవేట్ పాఠశాల యజమాన్యం వివరాల్లోకెళితే కమలాపురం నియోజవర్గం వల్లూరు మండలంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాల వేదాస్ స్కూలుకు సంబంధించిన వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని పాఠశాలకు తరలిస్తూ ఉన్నారు. అయితే జరగరాని నష్టం ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురి అవుతున్నారు.జిల్లా విద్యాశాఖ యంత్రాంగం తక్షణమే స్పందించి ఆయా ప్రవేట్ పాఠశాలకు సంబంధించిన బస్సులలో పరిమితికి మించి తీసుకెళ్లకుండా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## పెండింగ్‌లో వున్నా ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

**● ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్**

**● ఆర్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో వేంపల్లి పాలిటెక్నిక్ కళాశాల నందు ఆందోళన**




**వేంపల్లి జులై 04:-** రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఇంటర్, ఎంబిఏ,ఏంసిఏ కోర్సు లకు రావాల్సిన పెండింగ్ ఫీజు రియింబర్స్ మెంట్,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం వేంపల్లి పట్టణ పరిధిలోని స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ లో విద్యార్థుల తో కలిసి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల విషయం లో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని,దీనివలన వేలాది మందికి వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న,చదువుతున్న విద్యార్థులకు తీవ్ర మనోవేదన కు గురించేసిందని,కాలేజీ లనుండి తీవ్ర ఒత్తిడి కి గురై చదువులు మధ్యలో ఆపేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఇక జీ.ఓ నెంబర్ 77 వలన ప్రయివేట్ కాలేజీ లల్లో చదువుతున్న పీజీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్ లేకుండా చేయడంతో పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయడం జరిగిందని,తక్షణమే ఈ జీ.ఓ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలకు సరైన నిధులు విడుదల చేయకపోవడంతో చాలా పాలిటెక్నిక్ కాలేజీలో సరైన ప్రాక్టికల్ మిషనరీస్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. అదేవిధంగా నియోజకవర్గనికి ఒక పాలిటెక్నిక్ కళాశాల ఉండడం వలన వాటిలో లెక్చరర్స్ లేక సరైన బోధన జరగడం లేదని తక్షణమే అధ్యాపకులను నియమించాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అన్ని విభాగాల అధికారులతో రివ్యూ: టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల జూలై 04:-** స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ పిడి రాజ్యలక్ష్మి తో కలిసి పులివెందుల నియోజకవర్గంలో అన్ని విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 మోడల్ గురించి అలాగే పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించారు నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను బిటెక్ రవి నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ మరియు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటిఇంటికీ ప్రచారంలో ప్రజలు తమ సమస్యలను బీటెక్ రవి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వం వైయస్సార్ అండ్ ఆర్కిటెక్ యూనివర్సిటీ పై కపట ప్రేమ మానుకోవాలి

- **యూనివర్సిటీ విద్యార్థులకు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ ఇప్పించాలి**
- **వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి డిమాండ్**

**చెన్నూరు జూలై 04:–**వైఎస్ఆర్ అండ్ ఆర్కిటెక్ యూనివర్సిటీ పై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ మానుకో వాలని వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చెన్నూరు మండలం గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజ్ లో పరిధిలో గల వైయస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీని ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ..వైయస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీలో 500 మంది విద్యార్థులతో 13 డిపార్ట్మెంట్ లతో ఉన్నదని అయితే ఆర్కిటెక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినదని విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దని ఆయనక హితవు పలికారు. 2020,21,22 విద్యా సంవత్సరానికి సంబంధించిన సి ఓ ఏ కౌన్సిల్ అఫ్ ఆర్కిటెక్ పరిమిషన్ ఇవ్వవలసి ఉందని, పది రోజుల్లో విద్యా సంవత్సరం పూర్తి అవుతున్న ఇంకా పర్మిషన్ లేకపోవడం పై విద్యార్థులు




ఆందోళనకు గురవుతుంటే యూనివర్సిటీ అధికారులు ,ఉన్నత అధికారులు అదిగో ఇదిగో అంటూ మోసం చేస్తూనే ఉన్నారని ఇది సరైన పద్ధతి కాదని అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. పైగా ప్రభుత్వం యూనివర్సిటీ బిల్డింగులకు రెంటు కడుతుంటే వైస్ ఛాన్సలర్ కాంట్రాక్టర్ కి మధ్య విభేదాల కారణంగా విద్యార్థులను ఇబ్బంది పెడుతూ హాస్టల్ లేకుండా వికెట్ చేయమని ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా చేయడం దారుణమని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థితో కాషన్ డిపాజిట్ కింద 12 వేల రూపాయలు కట్టించుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విధంగా వ్యవహరించడం సరైనటువంటి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఇక్కడ అధ్యాపకులు కూడా మే నెల 21 వచ్చేది వరకు వారి బోధిత సమయం పూర్తయి రెన్యువల్ లేని కారణంగా అధ్యాపకులు బోధించకుండా ఉన్నారని తెలిపారు ఇలాంటి సందర్భంలో ఐదవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్ వర్క్, పరీక్షలకు ఎలా వెళ్తారని ఆయన అధికారులన్నీ ప్రశ్నించారు, ఈ క్రమంలోనే ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులను చెప్పి ఇంటికి పంపించడం జరిగిందన్నారు, మరి కొంతమంది విద్యార్థులను ఫీల్డ్ వర్క్ అని పంపించేశారని ఉన్న విద్యార్థులకు బోధనను బోధించకుండా వ్యవహరిస్తున్నారని ఆయన తెలియజేశారు, పైగా ఆర్ట్ అండ్ డిజైన్ ( ఏడి ) ఏప్రిల్ లో ఇవ్వవలసిన సెట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆలస్యం చేస్తూ ఉన్నారని, వైయస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీ పై అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని లోతుగా సమగ్ర విచారణ చేపట్టాలని, ఈ విషయంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఎర్ర సాని నిరంజన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు, రెడ్డి శేఖర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనాడు విలేఖరి అంజయ్యపై దాడి

- **పెనుకొండలో అంజయ్య పై వృత్తి పరమైన దాడి ఆలా**
- **విడపనకల్‌లో ఈనాడు విలేఖరి ఎర్రిస్వామి అన్నా వదినలపై దాడి ఇలా!**

**ఉరవకొండ జులై 04:–** పెనుగొండలో ఈనాడు విలేఖరి అంజయ్య పై దాడి జరిగింది.టిడిపి శ్రేణులు ఈ దాడికి తెగబడ్డారు.విడపనకల్ మండలం గాజుల మల్లాపురంలో ఈనాడు విలేఖరి స్వామి తన అణుయులతో ఆస్తికోసం అన్నా వదిన పిల్లలపై దాడికి పాల్పడ్డారు.ఒకరు అలా మరొకరు ఇలా,లోకో భిన్న రుచికి అనడానికి చక్కటి ఉదాహరణలు.వృత్తిపరంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈనాడు విలేఖరి అంజయ్య పై దాడి హేయమైన చర్యకాగా, విడపనకల్ మండలం గాజుల మల్లాపురం గ్రామంలో నెల రోజులకు జరిగిన ఆస్తి తగాదా విషయంలో విలేకరి స్వామి తన తోబుట్టువులపై దాడి చేయటం వృత్తికి కళంకం.అంజయ్య దాడి వెనక టిడిపి వర్గీయుల చర్య మానహ హక్కుల ఉల్లంఘనే అవుతుంది.ఇక ఎర్రి స్వామి విషయంలో మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుంది.ఇరువురి సంఘటనల దాడుల నేపథ్యంలో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని నేర ప్రవృత్తికి పాల్పడ్డారు.ఈ రెండు ఘటనలను అభివృద్ధి కానుకులు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండిస్తున్నారు.విలేకరులు దాడులు చేయటం ఏమి? విలేకరులపై దాడులు చేయించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ వాస్తవాలు జీర్ణించుకోలేక తెదేపా దాడులకు పాల్పడుతుంటే,మరో విలేఖరి ఆస్తికోసం అడ్డదారులకు పాల్పడటం సరికాదని వృత్తి విలువలు దిగజార్చడమే అవుతుందనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.దుండగులు అధికార పార్టీలో ఉన్నా,విలేకరి ముసుగులో దాడులకు పాల్పడిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసుకుని శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.మరోసారి రెచ్చిపోయిన మంత్రి సబితా వర్గీయులు

**ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైసీపీ టిడిపి వర్గీయులు ఘర్షణ**

**వీడియోలు చిత్రీకరిస్తున్న మీడియాపై మంత్రి వర్గీయులు దాడి**

**పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వర్గీయులు మరోసారి రెచ్చిపోయారు.గతంలో మీడియా జర్నలిస్టులపై దాడి చేసిన సంఘటన మరువక ముందే ఇవాళ మరోసారి ఈనాడు విలేఖరి అంజయ్యపై దాడికి తెగబడ్డారు. సోమందేపల్లి మండలంలో పాపిరెడ్డిపల్లి వద్ద ఉన్న కేజీబీవీ విద్యాలయంలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ వారిని పరామర్శించేందుకు వెళ్లారు. కడుపు నొప్పిగా ఉందంటూ ఉషశ్రీ వద్ద ఓ విద్యార్థిని బోరున విలపించింది. పిల్లల పరిస్థితి ఇలా ఉంటే మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించకుండా ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. ఇంతలో మంత్రి సవిత వస్తున్నారని.. మీరు ఇక్కడి నుంచి వెళ్లాలం టూ పోలీసులు ఉషాశ్రీకి చెప్పారు. మంత్రి వస్తే తానెందుకు వెళ్లాలంటూ ఆమె నిలదీశారు. ఇంతలో టీడీపీ నాయకులు అక్కడికి చేరుకుని వాగ్వాదానికి దిగారు. టీడీపీ –వైసిపి నాయకుల మధ్య మాటల యుద్ధానికి దిగారు. ఉషశ్రీ డౌన్ డౌన్ అంటూ టీడీపీ శ్రేణుల నినాదాల చేయగా.. సవిత డౌన్ డౌన్ అంటు వైసిపి శ్రేణుల నినాదాలు చేశారు. ఈదృశ్యాలను వీడియో తీస్తున్న ఈనాడు విలేఖరి అంజయ్యపై మంత్రి సవిత వర్గీయులు దాడి చేశారు. సెల్ ఫోన్ లాక్కుని పగులకొట్టి అతనిపై దాడికి తెగబడ్డారు. గతంలో కూడా మంత్రి వర్గీయులు ఇలానే జర్నలిస్టులపై దాడి చేశారు.దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి..

# ఈ కొత్తపల్లిలో ఘనంగా ప్రారంభమైన మొహరం వేడుకలు





**పులివెందుల రూరల్ జూలై 04:–** మండల పరిధిలోని ఈ కొత్తపల్లి గ్రామం నందు ఘనంగా మొహరం వేడుకలు ప్రారంభమయ్యాయి మోహరం పండగ పురస్కరించుకొని పూర్వ ఆనవాయితీగా ఈ కొత్తపల్లి నుంచి చంద్రగిరి ఎర్రబల్లి మరియు నల్లపురెడ్డి పల్లె గ్రామానికి కొత్తపల్లికి చెందిన హస్తం పేరు మరియు పిల్లల పేరు మొహరం వేడుకలతో ప్రారంభమవుతాయి కొన్ని దశాబ్దాల నుంచి ఈ గ్రామం నుంచి ఆనువాయితీగా ఈ పల్లెలకు ఇక్కడి నుంచి పీర్లు వెళ్లడం కొత్తపల్లిలో మోహర వేడుకలు సమాప్తం అయిన తర్వాత ఎర్రబల్లి చంద్రగిరి నల్లపురెడ్డి పల్లె గ్రామాల నుంచి కూడా ఆయా గ్రామాలకు సంబంధించిన పేర్లు ఇక్కడికి రావడం జరుగుతుంది ఈ మొహరం పండుగ వేడుకలో భాగంగా ఈ కొత్తపల్లి గ్రామం నందు ఎంతో అంగరంగ వైభవంగా ఈ మొహరం పండుగ నిర్వహి ంచడం జరుగుతుంది ఈ గ్రామం లో ఉన్నవారు ఇతర దేశాలలో ఉన్న కూడా ఈ మొహరం పండక్కు తప్పకుండా వస్తారు ఈ గ్రామంలో అందరూ కలిసికట్టుగా నిర్వహించుకునే పెద్ద పండగ అంటే మోహరం అని చెప్పుకోవచ్చు ఈ పండుగకు దేశ విదేశాల నుంచి రావడమే కాకుండా వారి సమీప బంధువులు కూడా పిలిపించుకొని ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఈ మొహరం పండుగలు భాగంగా విచిత్ర వేషధారణలు తో గ్రామస్తులు నిర్వహించడం జరుగుతున్నది వారం రోజులు జరుగుతున్న ఈ బాహర్ పండగలలో చివరి మూడు రోజులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతున్నది ఈ మొహరం పండుగ ఆదివారంతో ఈ కొత్తపల్లి గ్రామంలో ముగుస్తున్నది ఈ మొహరం గ్రామస్థానం తిలకించేందుకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల వారు హాజరవడం జరిగింది

# కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్‌చే రక్త వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**కడప జులై 04: –** కడప జిల్లాలో రక్తదాన కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు (ఎన్.జి.ఓ.లు) సంయుక్తంగా చేపట్టిన "రక్త వారోత్సవాలు" పోస్టర్లను కడప జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అశోక్ ఆవిష్కరించారు. ఈ రక్తదాన కార్యక్రమాలు జూలై 20 నుండి 26, 2025 వరకు జరుగుతాయి.జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఎస్పీ అశోక్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టవచ్చని, ఇది ఒక గొప్ప సామాజిక సేవ అని అన్నారు. రక్త నిల్వలు పెంచడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమన్నారు. ఈ రక్త వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జేబీవీఎస్, విక్షిత ఫౌండేషన్, చేతన ఫౌండేషన్, శ్రీ జ్యోతిబాయ్ పూలే సేవా సమితి, అమృత హస్తం సేవాసమితి, సిఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, కేర్ క్లబ్ ఫౌండేషన్, వింగ్స్ ఆఫ్ హ్యూమానిటీ సంస్థలను అభినందించారు. ఈ వారోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ప్రత్యేక రక్త వారోత్సవాలను ప్రపంచ రక్తదాతల దినోత్సవంతో సంబంధం లేకుండా, స్థానిక అవసరాలను తీర్చడానికి కొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ రక్తదాన శిబిరాల ద్వారా జిల్లాలో రక్తం కొరతను తీర్చడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.




## ప్రతి గ్రామం ప్రతి ఇంటికి పథకాలు అందడమే టిడిపి లక్ష్యం





**పత్తికొండ జూలై 04:–** ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందడమే టిడిపి లక్ష్యం అని ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం శాసనసభ సభ్యులు కే.ఈ శ్యామ్ కుమార్ పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రామంలో 3 వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ,చంద్రబాబు నాయుడు అందించిన తల్లికి వందనం,దీపం పథకం,యువతకు ఉపాధ్యాయ పోస్టులు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,పథకాలను ప్రజలకు వివరించి,రాబోయే రోజులలో చేపట్టబోయే అభివృద్ధి పథకాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో ,గ్రామ నాయకులు,తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు: పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట జులై 04:–** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. ఈరోజు అల్లూరు సీతారామరాజు 108వ జయంతి సందర్భంగా రాజంపేటఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి అల్లూరి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూభారతమాత బానిస సంకెళ్లను త్రెంపుటకు ఆంగ్లేయూలనెదిరించిన ధీరుడు..తన జీవితాన్ని దేశమాత స్వేచ్ఛ కోసం సమర్పణ చేసిన మన్యం వీరుడు..అణువణువునా దేశభక్తినీ, ఆత్మ లోని జీవశక్తిని నింపుకొన్న అరివీర భయంక రుడు.. ఆంగ్లేయుల తూటాలకు ఎదురు నిలిచి బాణమై నిలిచిన రుద్రుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మధ్య రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ బిజెపి మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం గిరీష్, బీజేపీ నాయకులు తోట నగేష్, పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

**శ్రీశైలం జులై 04:–** నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టుకు జూరాల నుంచి 76,841 క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తుండగా 67,318 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎడమ గట్టు విద్యుత్కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు,కుడిగట్టు విద్యుత్కేందం నుంచి 32,003 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 875.9 అడుగల వరకు నీరు నిలువ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు సామర్థ్యం 215.8 టీఎంసీలకు గాను 167. 8 టీఎంసీల నీరు ఉందని వెల్లడించారు.




# కలవరపెడుతున్న ఉద్యోగరంగం !

ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చన్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమద్దతిలో అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ధి కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చన్నది ముందుగా తేల్చుకోవాలి. సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ధి కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు. ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు త్వరగా అందుబాటులోకి రావాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు కాకుండా, ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి



రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. గంగవరం పోర్టు, పోలవరం ప్రాజెక్ట్, ఫార్మాసిటీల లాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ఘోరాలు జరక్కుండా దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పోయారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. భూములు



ఇచ్చిన రైతుల త్యాగాలను కూడా గుర్తించని కంపెనీలు వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సిగాచీ పరిశ్రమలో జరిగిన దారుణమే ఇందుకు నిదర్శనం. పరిశ్రమలను ప్రోత్సహించి, ఆరోగ్యకర వాతావరణంలో ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఆయా కంపెనీల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని ప్రభుత్వాలు చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. అలాగు భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. ఉద్యోగ,ఉపాధి రంగాలకు పెద్దపీట వేసినప్పుడే స్వయం సమృద్ధి సాధ్యం కాగలదు.

# దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి

**● తొలి ప్రయత్నంగా మహిళా అధ్యక్షురాలు ● ముందువరసలో నిర్మలా సీతారామన్,వానతీ శ్రీనివాసన్**

**న్యూఢిల్లీ,జూలై4:** సంస్థాగత ఎన్నికల పక్రియను భారతీయ జనతా పార్టీ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్న వేళ కొన్ని ఆసక్తికర అంశాలు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా దక్షిణాదిలో పాగా వేయాలన్న బలమైన కోరికతో ఉంది. ఉత్తరాది పార్టీ అన్న ముద్రను తొలగించుకునే క్రమంలో వేస్తున్న అడుగులు ఇప్పుడు జాతీయ అధ్యక్ష పదవి విషయంలో ఆయరించే ప్రయత్నాలు మొదలయ్యాని తెలుస్తోంది. బిజెసి సాహసాలు చేయడంలోను, ప్రయోగాలు చేయడంలోనూ ముందుంటుంది. దీనితో ఏ పార్టీ పోటీపడలేదు. కాంగ్రెస్‌లో ఇందిర కుటుంబ వారసత్వమే కొనసాగుతుంది. ప్రాంతీయ పార్టీల్లో కూడా వారసత్వ రాజకీయాలే ఉంటాయి. ఈ వాసనలు లేకుండా మనగలుగుతున్న పార్టీ బిజెపి మాత్రమే. ఇందులో చేరిన సామాన్యులు కూడా అసామాన్యులుగా ఎదిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి దక్షిణాది నుంచి పార్టీ అధ్యక్ష పదవిని ఎంచుకునే విషయాన్ని పరిశీలిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. అందులోనూ మహిళలయితే మంచిదనే భావనా ఉంది. దీనికితోడు ఉత్తర, దక్షిణ భారతాలు కలుపుతూ...భాషా పరంగా నైపుణ్యాలు ఉండేవారిని కూడా వెతుకుతున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే నిర్మలా సీతారామన పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఆమె హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడడమే గాకుండా కఠినంగా పరిశ్రమ చేయగలరు. ఇకపోతే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో బిజెపి సారథుల నియామకాలు పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో



అధ్యక్షులను ఖరారు చేశారు. ఈ క్రమంలో ఇటీవలే అనేక రాష్ట్రలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ అధ్యక్షుల ఎంపిక సాగింది. తెలంగాణకు రామచంద్రరావు, ఎపికి మాధవ్‌లు ఎంపికయ్యారు. వీరిద్దరూ పార్టీకి అంకితమై పనిచేస్తున్నవారే. ఇక్కడ కులాల కన్నా పార్టీకి అంకితమై ఉన్నవారినే గుర్తించారు. ఇలా అధ్యక్షుల ఎంపిక పూర్తయిన తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణాదికి మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఎందుకంటే దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి ఇలా చేయడంలో ఆశ్యర్యం లేదు. గతంలో వెంకయ్యనాయుడు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. తరవాత ఉపరాష్ట్రపతి కూడా అయ్యారు. జాతీయ అధ్యక్ష పదవి రేసులో పరధానంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనించాలి. అలాగే పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కూడా దక్షిణాది నుంచి మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేం దుకు ఆలోచనలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థికమంత్రిగా విమర్శలు వచ్చినా ఆమె దీటుగా జవాబిస్తున్నారు. ఓ రకంగా ఆమె మంచి వక్త కావడం కూడా కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా స్థానంలో ఆమె ఎంపిక సరైనదేనని అంటున్నారు. ఇకపోతే భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షు రాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ 1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆమె కూడా ఈరేసులో ఉన్నారు. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇక్కడ పాగా వేసేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. అన్నామలైని తప్పించాలన్న డిమాండ్‌ను కూడా అంగీకరించింది. స్టాలిన్ ప్రభుత్వాన్ని సాగనంపే క్రమంలో ఈ ప్రయత్నాలు ఫలించవచ్చని అంటు న్నారు. ఒకవేళ ఇదే జరిగితే ఇతర పార్టీలకు ఇది ఓ చెంపపెట్టు కాగలదు. అలాగే బిజెపి చేస్తున్న కసరత్తు కూడా ప్రజల్లో ప్రభావం చూపగలదని భావిస్తున్నారు.




# దలైలామా ఎంపిక.. భారత్‌కు పరీక్ష

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక భారత్‌కు దౌత్యపరమైన పరీక్షగా తయారైంది. వారసుడి ఎంపికకు తమ ఆమోద ముద్ర తప్పనిసరి అంటూ చైనా చేసిన డిమాండ్‌ను భారత్ తోసిపుచ్చింది. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం ఇప్పటి దలైలామాదే తప్ప మరెవరికీ లేదని భారత్ స్పష్టం చేసింది. దలైలామా బుధవారం తన వారసుడి ఎంపికపై కీలక ప్రకటన చేస్తూ తన పునర్జన్మ (రీ ఇంకార్నేషన్)కు గుర్తింపు ఇచ్చే ఏకైక హక్కు తమ అధికారిక గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాను హెచ్చరిస్తూ స్పష్టం చేశారు. కొత్త దలైలామాను ఎంపిక చేయడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను ఆయన వ్యతిరేకించారు. అయితే దలైలామా ప్రకటనకు వెంటనే చైనా స్పందించింది. దలైలామా వారసుడిని ఎంపిక చేయడానికి తమ సెంట్రల్ గవర్నమెంట్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా టిబెట్ మధ్య మరో కొత్త సంఘర్షణ మొదలవుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. దలైలామా పరంపరకు 600 ఏళ్ల చరిత్ర ఉంది. చైనా కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని వ్యవస్థ ఎంపిక కన్నా దలైలామాకే ఎంపిక అవకాశం కల్పించే నైతికతకు భారత్ మద్దతు ఇవ్వాల్సి ఉంది. భారత్ చైనా మధ్య టిబెట్ వివాదం సుమారు 70 ఏళ్లుగా నడుస్తోంది. 13వ శతాబ్ద కాలంనుంచి టిబెట్ తమ దేశంలో భాగంగానే ఉందని చైనా వాదిస్తోంది. 1950 అక్టోబరులో టిబెట్‌ను భారత్ (%×అఽఋ ఖఅఅవఞవం ఎఅఎవ్%) ఆక్రమించుకోందని చైనా ఆరోపించడంతో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బ్రిటిష్ ప్రభుత్వం సలహాపై టిబెట్ అంశంపై దాదాపు చేతులెత్తేశారు. సైనిక సాయం లేకుండా టిబెట్‌కి ఎలాంటి ప్రయోజనం కలిగించాలన్నా నిర్ణయం తీసుకోవలసింది భారతేనని, టిబెట్ స్వతంత్రతకు గుర్తింపు అన్న ప్రసక్తే ఉండరాదని బ్రిటిష్ ప్రభుత్వం సూచించడంతో టిబెట్‌పై ఆధిపత్యాన్ని పరోక్షంగా చైనాకే నెహ్రూ విడిచిపెట్టారు. 1950లో సామ్యవాద ముసుగులో టిబెట్ విషయంలో చైనాను భారత్ వెనకేసుకు వచ్చిందన్న వాదనలు కూడా ఉన్నాయి. అప్పటి నుంచి టిబెట్‌పై సర్వాధికారం తమదేనని చైనా విర్రవీగుతోంది. 13వ దలైలామా 1912లో టిబెట్‌ను స్వతంత్ర ప్రాంతంగా ప్రకటించినా, 40 ఏళ్ల తరువాత చైనా టిబెట్‌పై దాడి చేసింది. 14 వ దలైలామా ఎంపిక ప్రక్రియ ప్రారంభమైన సమయంలో ఈ దాడి జరిగింది. ఆ యుద్ధంలో టిబెట్ ఓడిపోయింది. 1951 లోనే తమ నియంత్రణలోకి టిబెట్‌ను చైనా తెచ్చుకుంది. 1954లో చైనాతో భారత్‌కు కుదిరిన ఒప్పందంలో టిబెట్‌ను చైనాలోని ప్రాంతంగా గుర్తిస్తూ అంగీకరించింది. చైనా వేధింపులు తట్టుకోలేక 1959లో టిబెట్ నుంచి భారత్‌కు దలైలామా శరణార్థిగా వచ్చారు. ఆయనకు ఆశ్రయం కల్పించడంలో అప్పటి ప్రధాని నెహ్రూ ఎంతో సాయపడ్డారు. వేలాది మంది అనుచరులైన టిబెటన్లతో కలిసి హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో స్థిర నివాసం ఏర్పర్చుకున్నారు. దలైలామాపై చైనా వేర్పాటువాది, తిరుగుబాటుదారుడు అనే ముద్రవేసింది. భారత్ చైనా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో భారతదేశ టిబెట్ విధానంలో మార్పు వచ్చింది. భారత ప్రభుత్వంతో కలిసి దలైలామా చురుకుగా వ్యవహరించడం చైనాకు నచ్చడం లేదు. చైనా గత కొన్నేళ్లుగా తదుపరి దలైలామా ఎంపిక తమదేనని వాదిస్తోంది. టిబెట్‌ను పూర్తి స్వయం ప్రాతిపదిక ప్రావిన్స్‌గా 'జిజాంగ్' పేరుతో వ్యవహరిస్తోంది. బౌద్ధమత మఠాలను తన అధీనంలో ఉంచుకుంది. బౌద్ధ భిక్షువులైన లామాలపై తమ పెత్తనం సాగించడానికి కఠినమైన నిబంధనలను విధిస్తోంది. 'జిజాంగ్‌లో మానవ హక్కుల కొత్త యుగం' పేరుతో శ్వేతపత్రాన్ని ప్రకటించి టిబెట్‌లోని చట్టపరమైన, మతపరమైన వ్యవహారాలకు రక్షణగామార్గదర్శకాలను సూచించింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం దలైలామా ఎంపికకు మద్దతు ఇచ్చే విషయంలో ఆచితూచి వ్యవహరించవలసి ఉంటుంది. తాము నియమించే దలైలామాకే చట్టపరమైన అధికారం ఉంటుందని చైనా వాదిస్తోంది. చైనాకు చెందిన పిఎల్‌ఎ వెస్టర్న్ థియేటర్ కమాండ్‌కు టిబెట్ రీజియన్‌లో గట్టి పట్టు ఉంది. ఇప్పుడు చైనాకు వ్యతిరేకంగా దలైలామా ఎంపిక జరిగితే తీవ్ర సంఘర్షణలకు దారి తీయవచ్చు. తమ చెప్పుచేతల్లో నడిచే దలైలామా ఉండాలని చైనా ఆరాటపడుతోంది. అయితే దలైలామా వ్యవస్థను రద్దు చేసే మార్గంలో చైనా వెళ్లే అవకాశం లేదు.

# ప్రజాస్వామ్యంలో చర్చలకు తావు లేదా

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశానికి ఒక గుర్తింపు, గౌరవం ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కావడంతో ప్రజల భాగస్వామ్యం ప్రతి దశలోను ఉంటుంది. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా ప్రతిపక్షాల సలహాలు, సూచనలు పరిగణనలోనికి తీసుకొని ప్రజలను కూడా కలుపుకొనిపోయే ప్రజాస్వామ్యబద్ధమైన పాలన, ఒక సామరస్య సుహృద్భావ వాతావరణంలో జరుగుతూ ఉంటుంది. ప్రజాస్వామ్యంలో చర్చలు కీలక పాత్ర వహిస్తాయి. దేశంలో ఈ మే నెల నాటికి మణిపూర్ మారణ హెూమానికి రెండేళ్లు నిండింది. కుకీ మెయితీ జాతుల మధ్య వైరంగా పరిణమించిన రిజర్వేషన్ల సమస్యను అటు



రాష్ట ప్రభుత్వం ఇటు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకపోగా, దాదాపు 300 మంది మరణించినా చేష్టలుడిగిన ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహించాయి. చర్చలు జరిపే ప్రయత్నం ఏమాత్రం చేయలేదు. చివరికి ముఖ్యమంత్రి బైరాన్ సింగ్ తప్పుకుంటే రాష్ట్రపతి పాలన విధించారు. ప్రధాన మంత్రి మాత్రం ఏనాడు మణిపూర్ గురించి పార్లమెంటులో మాట్లాడడానికి ఇష్టపడ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పోరాటం చేస్తున్న జాతులతో చర్చలు జరపడానికి ఇష్టపడలేదు. సరిహద్దు దేశమైన పాకిస్తాన్ ఉగ్రవాదులు ఏప్రిల్ నెల చివరలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులను మతం పేరుతో కాల్చి చంపారు. యావత్ ప్రపంచం ఉలిక్కిపడి పాక్ దుశ్చర్యను ఖండించింది.

# గిల్ దెబ్బకు దిగ్గజాల రికార్డులు గల్లంతు




భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా ఆడింది. టెస్ట్ రెండో రోజున కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ డబుల్ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో గిల్ ఇప్పటివరకు తన టెస్ట్ కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన అతను 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సర్లతో 269 పరుగులు చేసి, తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరుగుల భారీ స్కోరు సాధించడంలో సహాయపడ్డాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో, గిల్ తన పేరు మీద అనేక పెద్ద రికార్డులను క్రియేట్ చేశాడు. శుభ్‌మన్ గిల్ తన మొదటి రోజు స్కోరు 114 పరుగులకు మొదలు పెట్టి.. రవీంద్ర జడేజాతో కలిసి 203 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. తర్వాత వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 144 పరుగులు జోడించాడు. ఆల్ రౌండర్ బ్యాట్స్‌మెన్ ఇద్దరూ కెప్టెన్ గిల్‌కు సపోర్టుగా నిలిచారు. రవీంద్ర జడేజా సెంచరీ మిస్ అయితే వాషింగ్టన్ తన అర్ధ సెంచరీని మిస్ చేసుకున్నాడు. జడేజా 89 పరుగులు చేయగా, సుందర్ 42 పరుగులు అందించాడు. ఈ రికార్డ్ బ్యాటింగ్ కారణంగా, గిల్ మొత్తం 12 రికార్డులను తన పేరిట నమోదు చేసుకున్నాడు. 1. టెస్టుల్లో భారత కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరు: 2019 లో పూణేలో దక్షిణాఫ్రికాపై 254 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ రికార్డ బ్రేక్ చేశాడు. 2. ఇంగ్లాండ్‌లో భారత బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక టెస్ట్ స్కోరు: 1979లో ది ఓవల్‌లో సునీల్ గవాస్కర్ చేసిన 221 పరుగుల రికార్డును శుభ్‌మాన్ గిల్ రికార్డ్ బ్రేక్ చేశాడు. 3. విదేశీ గడ్డపై 250o పరుగులు చేసిన మూడవ భారతీయ బ్యాట్స్‌మన్: వీరేంద్ర సెహ్వాగ్ (309, ముల్తాన్ , 254, లాహెూర్) రాహుల్ ద్రవిడ్ (270, రావల్పిండి) తర్వాత ఈ ఘనత సాధించిన మూడవ భారతీయ బ్యాట్స్‌మన్‌గా గిల్ నిలిచాడు. 4. విదేశాల్లో టెస్ట్ డబుల్ సెంచరీ చేసిన రెండవ భారత కెప్టెన్: విరాట్ కోహ్లీ 2016లో నార్త్ సౌండ్‌లో వెస్టిండీస్‌పై 200 పరుగులు చేశాడు. 5. టెస్టలలో డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్: మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ, సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ (7 సార్లు) తర్వాత డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. 6. టెస్టుల్లో డబుల్ సెంచరీ చేసిన రెండవ అతి పిన్న వయస్కుడైన భారత కెప్టెన్: గిల్ 25ఏళ్ల 298 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు. దీనికంటే ముందు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 23ఏళ్లు 239 రోజుల వయసులో డబుల్ సెంచరీ చేశాడు. 7. ఇంగ్లాండ్‌లో టెస్ట్‌ల్లో 250o పరుగులు చేసిన మూడవ విదేశీ కెప్టెన్: ఇంగ్లాండ్‌లో టెస్ట్ మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌లో 250 కంటే ఎక్కువ పరుగులు చేసిన మూడవ విదేశీ కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. ఈ ఘనతను ఆస్ట్రేలియాకు చెందిన బాబ్ సింప్సన్ (311 పరుగులు, 1964) దక్షిణాఫ్రికాకు చెందిన గ్రాహం స్మిత్ (277, 259 పరుగులు, 2003) చేశాడు. 8. ఇంగ్లాండ్‌పై వరుసగా మూడు టెస్టుల్లో సెంచరీలు సాధించిన నాల్గవ భారతీయుడు: మొహమ్మద్ అజారుద్దీన్, దిలీప్ వెంగ్‌సర్కార్, రాహుల్ ద్రవిడ్ (రెండుసార్లు) తర్వాత ఈ ఘనత సాధించిన నాల్గవ భారతీయ బ్యాట్స్‌మన్ గిల్. 9. ఇంగ్లాండ్‌పై వరుసగా టెస్ట్ సెంచరీలు సాధించిన మూడవ భారత కెప్టెన్: విజయ్ హజారే , మహ్మద్ అజారుద్దీన్ తర్వాత ఈ ఘనత సాధించిన మూడవ భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. 10. కెప్టెన్‌గా మొదటి టెస్ట్‌లో సెంచరీ, రెండవ టెస్ట్‌లో డబుల్ సెంచరీ చేసిన రెండవ భారతీయుడు: తన కెప్టెన్సీ కెరీర్‌లోని మొదటి రెండు టెస్టలలో సెంచరీ, డబుల్ సెంచరీ సాధించిన సునీల్ గవాస్కర్ తర్వాత గిల్ ఈ ఘనతను సాధించాడు. 11. శ్రీలంకకు చెందిన తిలకరత్నే దిల్షాన్ 2011లో లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌పై 193 పరుగులు చేశాడు. ఇది ఒక ఆసియా కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరు. 12. శుభ్‌మాన్ గిల్ ఇప్పుడు దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు 2004లో సిడ్నీలో ఆస్ట్రేలియాపై అజేయంగా 241 పరుగులు చేసిన సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది.

# కెప్టెన్సీ చేసే అవకాశం ఇప్పుడు లేదు

## •భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా



టెస్ట్ క్రికెట్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత జడేజా పేరు కెప్టెన్సీ, వైస్-కెప్టెన్సీ రేసులో పెద్దగా వినిపించలేదు. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు దక్కాయి. జడేజా కూడా తనకు టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టే అవకాశాలు లేవని అంగీకరించాడు. దాంతో సీనియర్ ఆటగాడిగా జట్టులో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 137 బంతుల్లో 89 పరుగులు చేసి తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి 6వ వికెట్‌కు 203 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు భారీ స్కోర్ చేసింది.రెండో రోజు ఆట అనంతరం జడేజా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా టీమిండియా కెప్టెన్సీ చేయాలనే కోరిక ఉందా అని విలేకరులు ప్రశ్నించగా.. 'ఆ అవకాశం ఇప్పుడు లేదు'అని జడేజా నవ్వుతూ బదులిచ్చాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌పై జడేజా ప్రశంసల జల్లు కురిపించాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. శుభ్‌మన్ గిల్ ఆత్మవిశ్వాసం అద్భుతం. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతను అసలు కెప్టెన్‌గా కనిపించలేదు. అదనపు బాధ్యతలను సమర్థవంతంగా మోస్తున్నాడు. ఈ రోజు దురదృష్టవశాత్తు ఔటయ్యాడు తప్పా.. ఈ ఇన్నింగ్స్‌లో అతను ఔట్ అవుతాడని నాకు అనిపించలేదు. చాలా బాగా ఆడాడు. మేము బ్యాటింగ్ చేసేటప్పుడు భాగస్వామ్యాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేదానిపై చర్చించుకున్నాం.'అని జడేజా చెప్పుకొచ్చాడు.గిల్‌తో కలిసి జడేజా 203 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ భారీ స్కోరు వైపు దూసుకెళ్లింది. అయితే, జోష్ టంగ్ వేసిన షార్ట్-పిచ్ బంతిని పుల్ చేయబోయి జడేజా ఔటయ్యాడు. ఆ తర్వాత గిల్ (269) వాషింగ్టన్ సుందర్ (42)తో కలిసి 144 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారత్ 587 పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్లకు 77 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ ఓ వికెట్ పడగొట్టాడు. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్.. తమ బజ్‌బాల్ గేమ్‌ను పక్కన పెట్టి జిడ్డు బ్యాటింగ్‌తో అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ ఆడింది. బెన్ డకెట్ (0), ఆలీ పోప్ (0), జాక్ క్రాలీ (19) విఫలమవ్వగా.. హ్యారీ బ్రూక్(30 బ్యాటింగ్), జోరూట్(18 బ్యాటింగ్) ఆచితూచి ఆడి ఇంగ్లండ్‌ను ఆదుకున్నారు.మూడో రోజు ప్రణాళిక గురించి జడేజా మాట్లాడుతూ, "మేము ఎక్కువగా ఆలోచించడం లేదు. మూడో రోజు ఆటలో లంచ్ బ్రేక్ సమయానికి 2-3 వికెట్లు తీయాలి. అలా చేస్తే, మేము కచ్చితంగా ఆటలో ముందుంటాము. పెద్ద భాగస్వామ్యాలు నమోదైనా.. ఆటను తేలికగా తీసుకోము. ఈ రోజు ఉత్సాహంగా ఆడాము. అదే జోరును కొనసాగించే ప్రయత్నం చేస్తాం. అనుకూల ఫలితం వస్తుందని ఆశిస్తున్నాం.'అని జడేజా చెప్పుకొచ్చాడు.

# చరిత్ర సృష్టించిన జెమీ స్మిత్




ఇంగ్లండ్ వికెట్ కీపర్ జెమీ స్మిత్ చరిత్ర సృష్టించాడు. 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టుపై సెంచరీ సాధించిన ఇంగ్లండ్ వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఐదు టెస్టల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జెమీ స్మిత్ సెంచరీ సాధించాడు. వన్డే తరహా బ్యాటింగ్‌తో చెలరేగిన జెమీ స్మిత్.. మూడో రోజు ఆటలో లంచ్ సెషన్‌కు ముందు జడేజా ఓవర్‌లో రెండు బౌండరీలు బాది 80 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ శతకంతో జెమీ స్మిత్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత్‌పై టెస్ట్ సెంచరీ బాదిన ఇంగ్లండ్ వికెట్ కీపర్ జెమీ స్మిత్ నిలిచాడు. 2011లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో వికెట్ కీపర్ మ్యాట్ ప్రియర్(103 నాటౌట్) చివరిసారిగా భారత్‌పై శతకం సాధించాడు. ఇప్పటి వరకు భారత్‌పై నలుగురు ఇంగ్లండ్ వికెట్ కీపర్లు మాత్రమే టెస్ట్ సెంచరీలు నమోదు చేశారు. 1952లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ వికెట్ కీపర్‌గా గాడ్‌ఫ్రే ఇవాన్స్(104) భారత్‌పై శతకం సాధించగా.. 1996లో లార్డ్స్‌లోనే జాక్ రస్సెల్(124) సెంచరీ సాధించాడు.ఇంగ్లండ్ తరపున టెస్ట్‌ల్లో అత్యంత వేగంగా సెంచరీ బాదిన నాలుగో బ్యాటర్‌గా జెమీస్మిత్ నిలిచాడు. ఈ క్రమంలో అతను హ్యారీ బ్రూక్ రికార్డ్‌ను సమం చేశాడు. ఈ జాబితాలో గిల్బెర్ట్ జెస్సాప్ అగ్రస్థానంలో ఉన్నాడు. 1902లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో అతను 76 బంతుల్లో సెంచరీ సాధించాడు. 2002లో న్యూజిలాండ్‌పై జానీ బెయిర్ స్టో 77 బంతుల్లో, 2022లో పాకిస్థాన్‌పై హ్యారీ బ్రూక్ 80 బంతుల్లో సెంచరీ సాధించారు. 2015లో న్యూజిలాండ్‌పై బెన్ స్టోక్స్ 85 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. 77/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో జోరూట్(22), బెన్ స్టోక్స్(0) వరుస బంతుల్లో పెవిలియన్ చేరారు. ఈ ఆరంభాన్ని భారత బౌలర్లు అందిపుచ్చుకోలేకపోయారు. ముఖ్యంగా ప్రసిధ్ కృష్ణ పేలవ బౌలింగ్‌తో టీమిండియాకు నష్టం చేశాడు. క్రీజులో సెట్ అయిన హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్.. దూకుడుగా బ్యాటింగ్ చేశారు. భారత బౌలర్లను చెడుగుడు ఆడారు. దాంతో ఇంగ్లండ్ 249/5 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. తొలి సెషన్‌లో ఇంగ్లండ్ 27 ఓవర్లలో 172 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోర్ చేసింది.

# భారత్- బంగ్లాదేశ్ సిరీస్‌పై రాని స్పష్టత




టీమ్‌ఇండియా సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అభిమానులకు బ్యాడ్ న్యూస్! భారత క్రికెట్ జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో ప్రత్యర్థి బంగ్లాతో టీమ్‌ఇండియా మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే ఈ పర్యటన రద్దయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ టూర్‌కు సంబంధించి భారత ప్రభుత్వం నుంచి బీసీసీఐ ఇంకా అనుమతి రాలేదని తెలిసింది.ఆగస్టు 17న ఈ పర్యటనలో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. అయితే బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ద్వైపాక్షిక సంబధాల నేపథ్యంలో టీమ్‌ఇండియాను అక్కడకు పంపడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలుస్తోంది. బంగ్లాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉండడంతో ఆటగాళ్ల భద్రత విషయంలో అస్సలు రాజీ పడేదే లేదని భారత ప్రభుత్వం భావిస్తోందట. ఈ కారణంగానే ఈ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మరోవైపు, భారత ప్రభుత్వం అనుమతి లేకుండా టీమ్‌ఇండియా ప్లేయర్లను బంగ్లాదేశ్ పంపడం కుదరదని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది.ఈ పర్యటనపై రీసెంట్‌గా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మాట్లాడింది. భారత్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు తాము సిద్ధమని తెలిపింది. అయితే వచ్చే నెలలో ఈ సిరీస్ జరగకపోతే, నెక్ట్స్ విండోలోనైనా షెడ్యూల్ చేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతోంది. అయితే దీనిపై త్వరలోనే బీసీసీఐ- బీసీబీ సంయుక్తంగా ఓ ప్రకటన చేసే ఛాన్స్ ఉంది. సిరీస్‌ను వాయిదా వేస్తారా లేదా పూర్తిగా రద్దు చేస్తారా అనేది అప్పుడే క్లారిటీ రానుంది.ఇక బంగ్లాకు భారత ఆటగాళ్లను పంపడంలో ఇబ్బంది ఉంటే తటస్థ వేదికల్లోనైనా మ్యాచ్‌లు నిర్వహిస్తే బాగుంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆప్షన్‌కు కూడా పరిశీలించాలని క్రికెట్ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. కాగా, ఐసీసీ టోర్నీల్లో ప్రస్తుతం భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇలాగే పోటీ పడుతున్నాయి. అయితే టీ20, టెస్టులకు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్, విరాట్ కేవలం వన్డేల్లో కొసాగుతున్నారు. ఈ క్రమంలో రోహిత్, విరాట్ బంగ్లా పర్యటనకు వెళ్లే అవకాశం ఉండేది. ఈ టూర్‌లో వన్డే సిరీస్‌లో రో-కో ఆడతారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కానీ, ఇప్పుడు ఏకంగా పర్యటనే రద్దయ్యే అవకాశం ఉండడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు!



# బౌలింగ్‌తోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్న ఇషాన్ కిషన్

భారత వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరపున దుమ్మురేపుతున్నాడు. కేవలం తన బ్యాటింగ్‌తోనే కాదు, అప్పుడప్పుడు బౌలింగ్‌తోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇటీవల సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్, భారత దిగ్గజ స్పిన్ బౌలర్ హర్భజన్ సింగ్, దివంగత ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ షేన్ వార్న్ బౌలింగ్ యాక్షన్‌లను అనుకరించి బౌలింగ్ చేశాడు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇషాన్ కిషన్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడాడు. ఈ రెండింటిలోనూ అద్భుతంగా ఆడాడు. యార్క్‌షైర్‌పై 87 పరుగులు చేసి మెరిసిన ఇషాన్ సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో 77 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ తృటిలో మిస్ అయినా జట్టుకు కీలక పరుగులు అందించాడు. ఈ ప్రదర్శనలు టీమిండియాలో అతని స్థానాన్ని మరింత పటిష్టం చేస్తాయని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా పేరున్న ఇషాన్ కిషన్ బౌలింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇది 2014లో ఎంఎస్ ధోనీ న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టులో కొద్దిసేపు వికెట్ కీపింగ్ నుండి తప్పుకొని బౌలింగ్ చేసిన సందర్భాన్ని గుర్తు చేసింది. సోమర్‌సెట్‌తో జరిగిన వర్షం అంతరాయం కలిగించిన డ్రా మ్యాచ్‌లో ఇషాన్ తనలోని మరో కోణాన్ని చూపించాడు. అతనికి బౌలింగ్ చేసే అవకాశం వచ్చింది. ఇషాన్ ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. తన ఓవర్‌లో ఆఫ్-స్పిన్, లెగ్-స్పిన్ రెండింటినీ ప్రయత్నించాడు. చివరికి రౌండ్ ది వికెట్‌కు కూడా మారాడు. ఓవర్‌ను హర్భజన్ సింగ్ బౌలింగ్ యాక్షన్‌ను ఇమిటేట్ చేస్తూ ప్రారంభించాడు. ఆ తర్వాత లెగ్-స్పిన్నర్ వేసేటప్పుడు దివంగత క్రికెటర్ షేన్ వార్న్ యాక్షన్‌ను అనుకరించాడు. ఇందుకు క్లిప్‌ను అధికారిక కౌంటీ ఛాంపియన్‌షిప్ సోషల్ మీడియా హ్యాండిల్ షేర్ చేసింది. ఇషాన్ ఈ ఓవర్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చి తన బౌలింగ్ టాలెంట్ కూడా చూపించాడు. ఇషాన్ కిషన్ చివరిసారిగా జూలై 2023లో వెస్టిండీస్ పర్యటనలో భారత్ తరపున టెస్ట్ మ్యాచ్ ఆడాడు. 2025 ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన ఇషాన్ 14 మ్యాచ్‌లలో 354 పరుగులు సాధించాడు.



# మహేశ్ సినిమా కోసం ఎదురుచూస్తున్న

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా సూపర్‌స్టార్ మహేశ్ బాబు అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. తాను ఈ ఏడాది ఒక భారతీయ చిత్రంలో నటిస్తున్నట్లు ప్రియాంక చెప్పడంతో, మహేశ్ బాబుతో దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' గురించేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా ఓ కీలకపాత్రను పోషిస్తున్నారు.వివాహం తర్వాత హాలీవుడ్‌లో స్థిరపడిన ప్రియాంక చోప్రా, ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను ఇండియాను, ఇక్కడి సినిమాలను చాలా మిస్ అవుతున్నట్లు తెలిపారు. "ఈ సంవత్సరం నేను ఓ భారతీయ చిత్రంలో నటిస్తున్నాను. ఆ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారతీయ ప్రేక్షకులు నాపై చూపించే ప్రేమ ఎంతో విలువైనది" అని ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం 'ఎస్ఎస్ఎంబీ29' షూటింగ్ దశలో ఉంది. అటవీ నేపథ్యంలో సాగే ఈ అడ్వెంచర్ థ్రిల్లర్‌ను రాజమౌళి భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరికొత్త లుక్‌తో, మునుపెన్నడూ చూడని పాత్రలో అలరించనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక ఇదే ఇంటర్వ్యూలో, తనకు ఊహ తెలిశాక థియేటర్‌లో చూసిన మొదటి సినిమా మణిరత్నం 'బొంబాయి' అని, ఆ అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ప్రియాంక గుర్తుచేసుకున్నారు.

# ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి విషమం..
## ఆదుకునేందుకు ముందుకొచ్చిన ప్రభాస్!





సినీ నటుడు ఫిష్ వెంకట్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వేళ, ఆయనకు అండగా నిలిచేందుకు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ముందుకొచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకట్ ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రభాస్ బృందం హామీ ఇచ్చింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు కాస్త ఊరట చెందారు.కొంతకాలంగా ఫిష్ వెంకట్ ఆరోగ్యం క్షీణించడంతో, ఆయనను బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆయన రెండు కిడ్నీలు విఫలమైనట్లు, గత నాలుగేళ్లుగా డయాలసిస్‌పైనే జీవిస్తున్నట్లు ఆయన కుమార్తె స్రవంతి కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం వెంకట్ పరిస్థితి విషమంగా ఉందని, వెంటనే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారని ఆమె తెలిపారు. ఇందుకు సుమారు రూ. 50 లక్షలు ఖర్చవుతుందని, దాతలు ఎవరైనా ఆదుకోవాలని ఆమె మీడియా ద్వారా వేడుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న హీరో ప్రభాస్ బృందం వెంటనే స్పందించింది. ప్రభాస్ అసిస్టెంట్ తమకు ఫోన్ చేశారని, "కిడ్నీ ఇచ్చే దాతను సిద్ధం చేసుకోండి, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు మొత్తం మేం చూసుకుంటాం" అని హామీ ఇచ్చారని స్రవంతి మీడియాకు వెల్లడించారు. ప్రభాస్ చూపిన ఉదారతకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం తమ కుటుంబం కిడ్నీ దాత కోసం అన్వేషిస్తోందని స్రవంతి చెప్పారు. "నాన్న బ్లడ్ గ్రూప్‌తో నా రక్తం గ్రూప్ మ్యాచ్ కాలేదు. నాన్న తమ్ముడి గ్రూప్ మ్యాచ్ అయినా, ఆయనకు ఆరోగ్య సమస్యలు ఉండటంతో వైద్యులు వద్దన్నారు. దీంతో దాతల కోసం పలు సంస్థలను సంప్రదిస్తున్నాం" అని ఆమె వివరించారు. ఆది, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది, డీజే టిల్లులి వంటి అనేక చిత్రాల్లో ఫిష్ వెంకట్ తన నటనతో ప్రేక్షకులను మెప్పించిన విషయం తెలిసిందే.

# భారీ రేటుకు డ్యూడ్ డిజిటల్ రైట్స్




షార్ట్ ఫిల్మ్స్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన ప్రదీప్ రంగనాథన్ ఆ తర్వాత డైరెక్టర్ గా, హీరోగా మారి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. హీరోగా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తో దూసుకెళ్తున్న ప్రదీప్ స్వీయ దర్శకత్వంలో చేసిన లవ్ టుడే సినిమాతో మంచి హిట్ ను అందుకున్నారు. ఆ తర్వాత డ్రాగన్ సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో చాలా బాగా పాపులరయ్యారు. డ్రాగన్ సినిమాతో రూ. 100 కోట్ల క్లబ్ లో చేరిన ప్రదీప్ రంగనాథన్ ఆ సక్సెస్ ఇచ్చిన జోష్ లో వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. అందులో భాగంగానే ప్రస్తుతం ప్రదీప్ రెండు సినిమాలు చేస్తున్నారు. అందులో ఒకటి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ కాగా రెండోది డ్యూడ్ అనే యూత్ ఫుల్ సినిమా. స్టార్ డైరెక్టర్ సుధా కొంగర వద్ద అసిస్టెంట్ గా వర్క్ చేసిన కీర్తీశ్వరన్ డ్యూడ్ తో డైరెక్టర్ గా మారుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రేమలు ఫేమ్ మమిత బైజు హీరోయిన్ గా నటిస్తుండగా, ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. డ్యూడ్ మూవీలో సీనియర్ హీరో శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ రైట్స్ గురించి సోషల్ మీడియాలో ఓ క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. డ్యూడ్ సినిమా రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయని అంటున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ డ్యూడ్ సినిమా డిజిటల్ హక్కులను ఏకంగా రూ. 25 కోట్లకు కొనుగోలు చేసిందని సమాచారం. డ్యూడ్ సినిమా హక్కులు ఈ రేంజ్ రేటుకు అమ్ముడు పోవడానికి కారణం ప్రదీప్ కు ఉన్న వరుస హిట్లతో పాటూ, అతనికి ఉన్న ఫాలోయింగేనని అంతా భావిస్తున్నారు. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. వరుస హిట్లతో దూసుకెళ్తున్న ప్రదీప్ కు ఈ సినిమా ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి

# యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న 'హరిహర వీరమల్లు'.. 24 గంటల్లోనే ఆల్ టైమ్ రికార్డు!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం విడుదలకు ముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఈ నెల 24న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో గురువారం విడుదల చేసిన ఈ చిత్ర ట్రైలర్, యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 24 గంటల్లోనే ఈ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి అసాధారణ స్పందన లభించింది.ఒక్క తెలుగు వెర్షన్ ట్రైలరే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, టాలీవుడ్‌లో ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఇక అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్‌కు 24 గంటల్లోనే 61.7 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఇది కేవలం ఒక రికార్డు మాత్రమే కాదని, భవిష్యత్తులో రాబోయే సినిమాలకు ఒక హెచ్చరిక అని కూడా చిత్రబృందం పేర్కొంది.చారిత్రక కథాంశంతో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పిస్తున్నారు. మొదట ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహించగా, కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకోవడంతో మిగిలిన భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేశారు.





# అక్కడ గెలిచిన
## మానుషి ఇక్కడ ఓటమి



ఇండియన్ ముద్దుగుమ్మలు అంతా కోరుకునే అందాల తార కిరీటంను హర్యానా రాష్ట్రంకు చెందిన మానుషి చిల్లర్ 2017లో దక్కించుకుంది. ఫెమినా మిస్ ఇండియా 2017 పోటీల్లో హర్యానా రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన మానుషి చిల్లర్ అదే ఏడాది మిస్ ఇండియా వరల్డ్ 2017 టైటిల్‌ను గెలుచుకుంది. ఇండియాకు 17 ఏళ్ల తర్వాత మిస్ వరల్డ్ కిరీటాన్ని అందించిన ముద్దుగుమ్మగా మానుషి చిల్లర్ నిలిచింది. ఈ అరుదైన గౌరవం, అందాల కిరీటం దక్కించుకున్న ఆరవ భారతీయురాలుగా మానుషి చరిత్రలో నిలిచింది. సాధారణంగా అందాల పోటీల్లో విజయం సాధించిన వారు ఎక్కువగా సినిమాల్లో అడుగు పెడుతూ ఉంటారు, చాలా మంది అదే విధంగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. మానుషి సైతం బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. అందాల కిరీటం వచ్చిన తర్వాత కొంత గ్యాప్ తీసుకుని మానుషి చిల్లర్ సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇవ్వడం జరిగింది. 2022లో సామ్రాట్ పృథ్వీరాజ్ అనే పౌరాణిక సినిమాలో మానుషి నటించింది. తక్కువ సమయంలోనే మానుషికి హీరోయిన్‌గా మంచి గుర్తింపు లభించింది. మానుషి హీరోయిన్‌గా మొదటి ప్రయత్నం విఫలం అయింది.



# బ్యాంక్ స్కామ్ కేసు.. ఈడీ విచారణ ఎదుర్కొన్న నిర్మాత అల్లు అరవింద్



తెలుగు సినీ పరిశ్రమలో సంచలనం రేగింది. ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విచారించారు. హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థకు సంబంధించిన రూ. 101 కోట్ల బ్యాంక్ రుణ మోసం కేసులో ఆయనను సుమారు మూడు గంటల పాటు ప్రశ్నించి, వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఈ పరిణామం టాలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే, రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ సంస్థలు 2017-19 మధ్యకాలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ. 101 కోట్ల రుణం తీసుకుని ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రుణ నిధులను సంస్థ యజమానులు సొంత ప్రయోజనాలకు, అక్రమ నగదు బదిలీకి వాడారని ఈడీ గుర్తించింది. మొదట సీబీఐ కేసు నమోదు చేయగా, ఆ తర్వాత మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది.ఈ దర్యాప్తులో భాగంగా రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థతో అల్లు అరవింద్‌కు చెందిన సంస్థలకు మధ్య కొన్ని అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ లావాదేవీలపై స్పష్టత కోరుతూ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి హాజరైన అల్లు అరవింద్‌ను అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.విచారణ ఇంకా పూర్తికానందున, వచ్చే వారం మరోసారి తమ ఎదుట హాజరుకావాలని ఈడీ అధికారులు ఆయనకు సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రామకృష్ణ గ్రూప్ యజమానులు వి. రాఘవేంద్ర, వి. రవి కుమార్‌లతో అల్లు అరవింద్‌కు ఉన్న సంబంధాలపై కూడా ఈడీ ఆరా తీస్తోంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656